ప్రజాశక్తి

శుక్రవారం 7 నవంబరు 2025 | 8 పేజీలు

ఎన్‌టిఆర్ | కృష్ణా

పిహెచ్‌సి లో డయాలసిస్ వ్యాధిగ్రస్తుల జాబితాను పరిశీలిస్తున్న కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ

కొత్త జిల్లాల ఏర్పాటుపై కసరత్తు

ఎన్‌టిఆర్‌లో నూజివీడు, కృష్ణాలో కైకలూరు నియోజకవర్గాల విలీనం ?

ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి

ఆంధ్రప్రదేశ్ జిల్లాల పునర్విభజన ఆల్ మోస్ట్ కొలిక్కి వచ్చినట్లు తెలుస్తోంది. మార్కాపురం, మదనపల్లె కేంద్రాలుగా కొత్త జిల్లాలకు మంత్రివర్గ ఉపసంఘం సానుకూలత తెలిపింది. ఈనెల 10న జరిగే మంత్రివర్గ సమావేశంలో కొత్త జిల్లాలు, రెవెన్యూ డివిజన్లతో పాటు జిల్లాల సరిహద్దుల మార్పులపై స్పష్టత రానున్నట్లు తెలిసింది. ఏలూరు జిల్లాలోని నూజివీడు నియోజకవర్గాన్ని ఎన్టీఆర్ జిల్లాలో, కైకలూరు నియోజకవర్గాన్ని కృష్ణా జిల్లాలో తిరిగి చేర్చే ప్రతిపాదనలకూ మంత్రివర్గ ఉపసంఘం సానుకూలత వ్యక్తం చేసినట్లు తెలిసింది. గన్నవరం నియోజకవర్గాన్ని ఎన్టీఆర్ జిల్లాలో కలిపే అంశంపై స్థానిక ప్రజాప్రతినిధులతో మాట్లాడి త్వరలో నిర్ణయం తీసుకోనున్నట్లు తెలిసింది.

జనవరి నుండి కృష్ణా జలాలు

కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ

ప్రజాశక్తి - ఎ.కొండూరు : ఎన్‌టిఆర్ జిల్లా ఎ.కొండూరు, పరిసర ప్రాంతాల్లోని కిడ్నీ వ్యాధిగ్రస్తుల ఆరోగ్య పరిరక్షణపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెడుతోందని కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ అన్నారు. నిరంతర పర్యవేక్షణతో వైద్య సేవలు అందిస్తున్నామని, జనవరి నుంచి కష్ణా జలాలను పంపిణీ చేయనున్నామని ఆయన వెల్లడించారు. ఎ.కొండూరు, పరిసర ప్రాంతాల్లో కిడ్నీ బాధితులకు అందిస్తున్న సేవలను పరిశీలించేందుకు గురువారం జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఎ.కొండూరు మండలంలో పర్యటించారు. తొలుత వైద్యాధికారులతో కలిసి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు. అనంతరం కష్ణారావు పాలెం గ్రామంలో ఓవర్ హెడ్ వాటర్ ట్యాంక్ పైకెక్కి నీటి నాణ్యతను పరిశీలించారు. పీహెచ్‌సీలో డయాలసిస్ సేవలు పొందుతున్న కిడ్నీ బాధితులతో మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మీడియాతో మాట్లాడుతూ డయాలసిస్ సేవలపై రోగులు సంతప్తి వ్యక్తం చేశారన్నారు. రోగులకు అవసరమైన మందులతో పాటు పౌష్టికాహారంపై దష్టిసారిస్తున్నామన్నారు. రోగులు తప్పనిసరిగా వైద్యుల సూచనలను పాటించి ఆరోగ్యకర జీవితం దిశగా పయనించాలని సూచించారు. నెఫ్రాలజిస్టు వైద్య సేవలను విస్తతం చేసేలా విజిట్స్ పెంచనున్నట్లు తెలిపారు. వచ్చే జనవరి నుంచి ఎ.కొండూరుకు కష్ణా జలాలు పంపిణీ జరుగుతుందని కలెక్టర్ లక్ష్మీశ స్పష్టం చేశారు. కలెక్టర్ వెంట తిరువూరు ఆర్‌డీవో కె.మాధురి, డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని, గ్రామీణ నీటి సరఫరా సూపరింటెండెంట్ ఇంజనీర్ ఎస్.విద్యాసాగర్ తదితరులు ఉన్నారు.

నేడు రెడ్ షర్ట్స్, శారీస్ వాలంటీర్ల కవాతు

ఎంబి విజ్ఞాన కేంద్రంలో సభ

హాజరుకానున్న బి.వి.రాఘవులు

ప్రజాశక్తి - విజయవాడ : సోవియట్ రష్యాలో తొలి సోషలిస్టు విప్లవం విజయవంతమైన సందర్భాన్ని పురస్కరించుకుని సిపిఎం ఆధ్వర్యాన శుక్రవారం విజయవాడలో భారీ రెడ్‌షర్ట్స్, శారీస్ వాలంటీర్ల కవాతు, సభ జరుగుతాయి. కవాతు ఉదయం 10 గంటలకు తుమ్మలపల్లి కళాక్షేత్రం వద్ద ప్రారంభమవుతుంది. అనంతరం ఎంబి విజ్ఞాన కేంద్రంలో "సోషలిజం ఔన్నత్యం – సామ్రాజ్యవాద ప్రమాదం' అన్న అంశంపై సభ జరుగుతుంది. ఈ సభలో సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బి.వి.రాఘవులు ప్రసంగిస్తారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబురావు, ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డి.వి.కృష్ణ, రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్ తదితరులు పాల్గొంటారు.

రౌండ్‌టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న కెవిపిఎస్ రాష్ట్ర కార్యదర్శి అండ్ర మాల్యాద్రి

అంబేద్కర్ స్మృతివనం నిర్వహణపై విధాన పత్రం విడుదల చేయాలి

- దళిత, గిరిజన, ప్రజా సంఘాల రౌండ్‌టేబుల్ తీర్మానం
- విద్యా, వైజ్ఞానిక కేంద్రంగా అభివృద్ధి చేయాలి : వి.శ్రీనివాసరావు
- అభివృద్ధి కమిటీలో పౌర సంస్థలకు భాగస్వామ్యం కల్పించాలి : మాల్యాద్రి

'ఆంధ్ర కురియన్'గా పేరుగాంచిన జానకిరామయ్య

ప్రజాశక్తి - ఉంగుటూరు (గన్నవరం), మొవ్వ : విజయ డెయిరీ (కృష్ణా మిల్క్ యూనియన్) మాజీ చైర్మన్ మండవ జానకిరామయ్య 'ఆంధ్ర కురియన్'గా పేరుగాంచారు. కృష్ణాజిల్లా గన్నవరం మండలం అల్లాపురం రిషి వాటికలో గురువారం తెల్లవారుజామున కన్నుమూసిన ఆయన కృష్ణాజిల్లా పాల ఉత్పత్తిదారుల పరస్పర సహకార సంఘం అధ్యక్షుడి (విజయ డెయిరీ చైర్మన్)గా ఏకగ్రీవంగా ఎన్నికై 27 ఏళ్లపాటు సేవలందించారు. రైతుల శ్రేయస్సుకు అనేక అభివద్ధి కార్యక్రమాలు చేపట్టారు. రోటరీ ఫౌండేషన్ సహాయంతో పశువైద్య సేవా వాహనాన్ని అందుబాటులోకి తెచ్చారు. రైతుల ఇళ్ల వద్దే పశువులకు వైద్య సేవలు అందించే వ్యవస్థను ప్రారంభించారు. అనేక సేవా కార్యక్రమాల ద్వారా కృష్ణా జిల్లా రైతులు, వినియోగదారుల మన్ననలు పొందారు. పలువురు ముఖ్యమంత్రుల నుండి ప్రశంసలు అందుకున్నారు. 1981కు పూర్వం తెలంగాణ, విశాఖ స్టీల్ ప్లాంట్లలో క్లాస్ 1 కాంట్రాక్టర్ జీవనం ప్రారంభించారు. 1981లో మొవ్వ గ్రామ పంచాయతీ సర్పంచ్‌గా అత్యధిక మెజారిటీతో గెలుపొందారు. గ్రామంలో సుమారు 21 ప్రభుత్వ కార్యాలయాలు ఏర్పాటు చేయించారు. కేవలం 5 వేల జనాభా ఉన్న గ్రామంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల, వేమూరి సుందర రామయ్య ఆర్థిక తోడ్పాటుతో డిగ్రీ కళాశాల, పోస్ట్ గ్రాడ్యుయేషన్ సెంటర్ ఏర్పాటుకు కృషి చేశారు. గ్రామ పంచాయతీ కాంప్లెక్స్ నిర్మాణానికి ప్రవాస భారతీయుడు మండవ కనకయ్య కుమారుడు బాబూరావు ఆర్థిక తోడ్పాటు అందించగా, జానకి రామయ్య రికార్డు సమయంలో దాని నిర్మాణాన్ని పూర్తి చేశారు. తద్వారా పంచాయతీకి ఏడాదికి సుమారు రూ.20 లక్షల ఆదాయం లభిస్తోంది. గ్రామాభివద్ధికి విరాళాలు సేకరించి, దుకాణాలు ఏర్పాటు చేసి, వాటి నుండి ఆదాయం సమకూర్చే విధానాన్ని రూపొందించారు..

మండవ జానకిరామయ్య భౌతికకాయానికి నివాళులర్పిస్తున్న నెట్టెం రఘురాం, మండలి బుద్ధప్రసాద్ తదితరులు; అంతర్‌చిత్రంలో జానకిరామయ్య

ప్రముఖుల నివాళి

జానకిరామయ్య భౌతికకాయాన్ని పలువురు ప్రముఖులు సందర్శించి నివాళులర్పించారు. విజయ డెయిరీ చైర్మన్ చలసాని ఆంజనేయులు, కెడిసిసిబి చైర్మన్ నెట్టెం రఘురాం, రాష్ట్ర హౌసింగ్ బోర్డు చైర్మన్ లింగమనేని రామలింగేశ్వరరావు, మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు, అవనిగడ్డ, పామర్రు, కైకలూరు ఎంఎల్‌ఎలు మండలి బుద్ధప్రసాద్, వర్ల కుమార్ రాజా, కామినేని శ్రీనివాస్, గన్నవరం మాజీ ఎంఎల్‌ఎ డాక్టర్ దాసరి వెంకట బాలవర్ధనరావు, గన్నవరం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, మాజీ ఎంపిపి పొట్లూరి బసవరావు, కృష్ణా మిల్క్ యూనియన్ డైరెక్టర్, గన్నవరం సర్పంచ్ పాలడుగు నాని, మాజీ సర్పంచ్ గూడపాటి తులసిమోహన్, పెద అవుటపల్లి, బుద్ధవరం పాల కేంద్రం అధ్యక్షులు వేగే సాంబశివరావు, గొంధి నరేంద్ర నివాళులర్పించారు.

ముగిసిన స్కూల్ గేమ్స్ అంతర్ జిల్లా రెజ్లింగ్ పోటీలు

- ఓవరాల్ ఛాంప్స్‌గా అనంతపురం, చిత్తూరు, గుంటూరు, నెల్లూరు
- అత్యుత్తమ ప్రదర్శనలో కృష్ణా రెజ్లర్ అమర్ కుమార్‌కు బెస్ట్ ప్లేయర్ అవార్డు

ప్రజాశక్తి - విజయవాడ రూరల్ : విజయవాడ రూరల్‌ఫ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (ఎస్‌జీఎఫ్‌ఏపీ) నిర్వహించిన 69వ అంతర్–జిల్లా అండర్–14, అండర్–17 బాలుర , బాలికల రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్‌లో అనంతపురం, చిత్తూరు జిల్లాలు వరుసగా అండర్–17 బాలుర, బాలికల ఫ్రీస్టైల్ విభాగాలలో ఓవరాల్ ఛాంపియన్‌లుగా నిలిచాయి. బాలుర విభాగంలో అనంతపురం 19 పాయింట్లు సాధించి అగ్రస్థానంలో ఉండగా, బాలికల విభాగంలో చిత్తూరు 25 పాయింట్లతో ముందంజలో ఉంది. అండర్–14 విభాగంలో, గుంటూరు, ఎస్‌పీఎస్ నెల్లూరు జిల్లాలు వరుసగా 22 మరియు 24 పాయింట్లతో ఓవరాల్ ఛాంపియన్‌షిప్ టైటిళ్లను కైవసం చేసుకున్నాయి. అండర్–17 బాలుర విభాగంలో, నెల్లూరు (18 పాయింట్లు) గుంటూరు (17 పాయింట్లు) రెండు మూడవ స్థానాలను గెలుచుకోగా, బాలికల విభాగంలో, అనంతపురం (19 పాయింట్లు) తూర్పు గోదావరి (16 పాయింట్లు) రెండు మూడవ స్థానాలను గెలుచుకున్నాయి. అండర్–14 బాలుర విభాగంలో, నెల్లూరు (18 పాయింట్లు) విశాఖపట్నం (15 పాయింట్లు) గుంటూరు తర్వాతి స్థానాల్లో నిలిచాయి, బాలికల విభాగంలో, తూర్పు గోదావరి (19 పాయింట్లు) కష్ణా జిల్లా 16 పాయింట్లతో రెండు మూడవ స్థానాల్లో నిలిచాయి. స్కూల్

(మిగతా 2లో)

ప్రజాసంకల్ప యాత్ర వేడుకలు

ప్రజాశక్తి - విజయవాడ : ప్రజాసంకల్ప యాత్రతో పాలనలో నూతన ఒరవడి తీసుకువచ్చి, ప్రజల హృదయాలలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిరస్మరణీయ స్థానం సంపాదించుకున్నారని మాజీ ఎమ్మెల్యే, వైసిపి సెంట్రల్ నియోజకవర్గ సమన్వయకర్త మల్లాది విష్ణు అన్నారు. స్థానిక 29వ డివిజన్ మధురానగర్‌లో గురువారం వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజాసంకల్ప యాత్ర ప్రారంభించి 8 ఏళ్ళు పూర్తయ్యిన సందర్భంగా వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ అవుతు శ్రీశైలజరెడ్డి, పలువురు వైసిపి నేతలతో కలిసి విష్ణు భారీ కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు.

'మధురం మధురం ఈ సమయం' కచేరి

విజయవాడ : శ్రీ ఇంద్రకీలాద్రి కల్చరల్ అకాడమీ ఆధ్వర్యంలో గురువారం రాత్రి స్థానిక గాంధీనగర్ కౌతా పూర్ణానందం కళావేదికపై "మధురం మధురం ఈ సమయం" మకుటంతో సినీ సంగీత విభావరి హాయి హాయిగా సాగింది. కా. జి.ఆర్.కె- పోలవరపు సాంస్కృతిక సమితి, శ్రీకళాభారతి సహకారంతో లయన్ కొండేటి శ్రీదుర్గా నాగమణి నిర్వహణలో జరిగిన ఈ కచేరీలో ప్రముఖ వాస్తు పండితుడు తల్లపురెడ్డి శ్రీనివాసరెడ్డి, పవన్ కుమార్, శ్యామ్ ప్రసాద్, పసుపులేటి శ్రీనివాసరావు, ఆర్. మధుసూదనరావు, ధనలక్ష్మి, సునీత, రాజ్యం, రామకష్ణ, పి.ఏసుబాబు, వి. పార్ధసారధి సహా పలువురు ఔత్సాహిక గాయనీ గాయకులు కార్యక్రమాన్ని రక్తిగట్టించారు. ఈ సందర్భంగా తెలుగు తెలుగు కళావాహిని అధ్యక్షుడు చింతకాయల చిట్టిబాబుకు ఆత్మీయ సత్కారం జరిగింది. కార్యక్రమంలో గోళ్ల నారాయణరావు, డా. పరుచూరు విజయలక్ష్మి తదితరులు అతిథులుగా పాల్గొని నిర్వాహకుల్ని, సన్మాన గ్రహీతను అభినందించారు.

అలరించిన పాటల హరివిల్లు

విజయవాడ : కె.వి.ఆర్ సప్తస్వరమాలిక పాటల హరివిల్లు సినీ సంగీత కచేరీ గురువారం రాత్రి గాంధీనగర్ ఆశీష్ స్టూడియోలో ఉత్సాహపూరితంగా జరిగింది. కేవీ లహరిబాబు ప్రథమ వర్ధంతి సందర్భంగా గాయకుడు కె.వి.రమణబాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ గ్రాండ్ మ్యూజికల్ నైట్ లో ఇంకా వసంత్ కుమార్, జయంతి చక్రవర్తి, జోసఫ్, సుమలత, బొబ్బిలి మల్లేశ్వరి, దీప్తి, లక్ష్మణ్ నాయక్, కారుమంచి రాజు తదితర ఔత్సాహిక గాయనీ గాయకులు వివిధ చిత్రాల్లోని హిట్ సాంగ్స్ ను జన రంజకంగా ఆలపించారు. ట్రాక్స్ ను సూర్య సమకూర్చారు.

చిన్నారుల ఆర్ట్ కాంటెస్ట్ పోస్టర్ ఆవిష్కరణ

విజయవాడ : చిల్డ్రన్స్ డే సందర్భంగా ఈనెల 14న "స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్ విజయవాడ యూనివర్సిటీ, స్ఫూర్తి క్రియేటివ్ ఆర్ట్ స్కూల్, 64 కళలు.కామ్" సంయుక్త ఆధ్వర్యంలో 'ఆర్టిజో ఫైన్ ఆర్ట్స్ స్టూడియో" సమర్పణలో విద్యార్థులకు నిర్వహించనున్న ఆర్ట్ కాంటెస్ట్ పోస్టర్‌ను గురువారం ఆవిష్కరించారు. స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్ యూనివర్సిటీ డైరెక్టర్ ప్రొఫెసర్ డాక్టర్ రమేష్ శ్రీకొండ ఆవిష్కరించారు. ఆర్టిజో ఫైన్ ఆర్ట్స్ స్టూడియో ప్రోగ్రాం ఎగ్జిక్యూటివ్ పసుమర్తి అమర దీప్తి, 64కళలు.కామ్ ఎడిటర్ కళాసాగర్, స్ఫూర్తి క్రియేటివ్ ఆర్ట్ స్కూల్ డైరెక్టర్ స్ఫూర్తి శ్రీనివాస్, స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్ యూనివర్సిటీ ఫైన్ ఆర్ట్స్ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ పి.సంతోష్ కుమార్, ప్రైవేట్ సెక్రటరీ వి.వంశీ కృష్ణ పాల్గొన్నారు.

ముగిసిన స్కూల్ గేమ్స్ అంతర్ జిల్లా రెజ్లింగ్ పోటీలు

(మొదటి పేజీ తరువాయి)

గేమ్స్ చరిత్రలో తొలిసారిగా, నిర్వాహక కమిటీ ఉత్తమ క్రీడాకారుల అవార్డులను ప్రదానం చేసింది, ఇది అనంతపురం నుండి లావణ్య కృష్ణ జిల్లా నుండి అమర్ కుమార్ వారి అసాధారణ ప్రదర్శనలకు గాను లభించింది. ఈ ఛాంపియన్‌షిప్ ఎన్‌టిఆర్ జిల్లాలోని విజయవాడ రూరల్ మండలం నున్నలోని అశోక ఫంక్షన్ హాల్‌లో విజయవంతంగా ముగిసింది. దీనిని నున్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నిర్వహించింది. మూడు రోజుల టోర్నమెంట్‌లో ఆంధ్రప్రదేశ్‌లోని విద్యార్థి రెజ్లర్లు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఏపి రెజ్లింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు జి భూషణం విజేత జిల్లాలకు ఓవరాల్ ఛాంపియన్‌షిప్ ట్రోఫీలను అందజేశారు. శాప్ రెజ్లింగ్ కోచ్ కె మనోహర్, టెక్నికల్ ఇన్‌చార్జ్ ఎస్ ఆనంద్, టోర్నమెంట్ అబ్జర్వర్ చిటికిన రమేష్ విజేతలకు పతకాలను పంపిణీ చేశారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి టి శ్రీ లత, నున్న జెడ్‌పిహెచ్ స్కూల్ ఫిజికల్ డైరెక్టర్ టి విజయ వర్మ, ఫిజికల్ డైరెక్టర్లు ఎంవి సత్య ప్రసాద్, సునీత పాల్గొన్నారు.

यूनियन बैंक ऑफ इंडिया / యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ, 4వ అంతస్తు, ఆంధ్రా బ్యాంక్ భవనం, ఆర్.ఆర్. అప్పారావు వీధి, విజయవాడ, ఏపి-520001.

వాహనం అమ్మకం నోటీసు

ఈ క్రింద పేర్కొన్న వాహనం(లు) యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (బ్యాంక్) ద్వారా ఫైనాన్స్ చేయబడి, నిర్ణిత గడువులో చెల్లింపు చేయని ఋణగ్రహీత/హామీదారు నుండి స్వాధీనం చేసుకోబడిన వాహనం అమ్మకానికి అందుబాటులో ఉంది. వాహనంను కొనుగోలు చేయడానికి ఆసక్తి ఉన్నవారు భౌతిక తనిఖీ మరియు వాహనం వివరాల కోసం క్రింద సంతకం చేసిన బ్యాంక్ వారిని సంప్రదించవచ్చు.

ఉద్దేశిత కొనుగోలుదారులు తమ ఆఫర్ లెటర్‌తో పాటు **రూ. 1,27,000/- (అక్షరాలా ఒక్క లక్ష ఇరవై ఏడు వేల రూపాయిలు మాత్రమే)** వాపసు చేయదగిన / సర్దుబాటు చేయదగిన బ్యాంకర్స్ చెక్ లేదా పే ఆర్డర్‌ను ఉపయోగించి **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచి, విజయవాడకు** అనుకూలంగా, చెల్లింపబడే విధంగా వడ్డీ లేని ధరావత్తు సొమ్మును డిపాజిట్‌గా సమర్పించాలి.

ఉద్దేశిత కొనుగోలుదారులు తమ ఆఫర్‌ను "**వాహనం నెం. AP 39 NN 2000** కొనుగోలు కోసం కోటేషన్" అని ఉన్న సీలు చేసిన కవరులో సమర్పించాలి మరియు **ది. 28.11.2025న మధ్యాహ్నం 02:00** గంటలలోపు క్రింద సంతకం చేసిన బ్యాంక్ వారికి చేరాలి. సీల్డ్ కోటేషన్లు **ది.29.11.2025న సాయంత్రం 04:00** గంటలకు తెరవబడతాయి మరియు తమ ఆఫర్‌లను సమర్పించిన కొనుగోలుదారులు ఆ సమయంలో హాజరు కాగలరు.

విజయవంతమైన బిడ్డర్లు కోట్ చేసిన ధరను కోటేషన్ తెరిచిన తేది నుండి 10 (పది) పని దినములలోపు లేదా బ్యాంక్ పొడిగించిన ఏదైనా సమయం లోపు పూర్తిగా జమ చేయాలి, అలా చేయడంలో విఫలమైనచో ధరావత్తు సొమ్ము జప్తు చేయబడుతుంది మరియు వాహనం(లు) తక్షణమే విక్రయించబడుతుంది.

వాహనం(లు) "ఉన్నది ఉన్నట్లుగా" విక్రయించబడుతుంది మరియు బ్యాంక్ వారు నిర్ణయించిన రిజర్వ్ ధర కంటే తక్కువకు విక్రయించబడదు. క్రింద సంతకం చేసిన బ్యాంక్ వారు ఎటువంటి కారణం చెప్పకుండా అన్ని లేదా ఏవైనా ఆఫర్‌లను ఆమోదించడానికి లేదా తిరస్కరించడానికి అధికారం కలిగియున్నారు.

వాహనం వివరాలు (తయారీ & మోడల్ & సంవత్సరం)	రిజిస్ట్రేషన్ నెం.	రిజర్వు ధర
TATA HARRIER XZA+ 2.0L KRYOTEC BS VI, 2022	AP 39 NN 2000	రూ. 12,63,000/- + వర్తించే జిఎస్‌టి.

చట్టబద్ధమైన బకాయిలు, నిర్వహణ ఛార్జీలు మరియు ఏవైనా ఇతర బకాయిలు/ఛార్జీలు ఉంటే వాటిని కాబోయే కొనుగోలుదారు తన సొంత వనరుల నుండి భరించాలి.

తేది: 06-11-2025 బ్రాంచి హెడ్, **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

यूनियन बैंक ऑफ इंडिया / యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ, లొకేటెడ్: 4వ అంతస్తు, ఆంధ్రా బ్యాంక్ భవనం, ఆర్.ఆర్. అప్పారావు వీధి, విజయవాడ, ఏపి-520001.

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తుల కొరకు)

(Rule 8(1) of Security Interest (Enforcement) Rules 2002)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 (2002 యొక్క యాక్ట్ నెం.54) ప్రకారము యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచి (79170) యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి సెక్షన్ 13(12)కు అనుబంధమైన రూల్ 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీత/తనఖాదారు: 1. శ్రీ కూనపులి సీతారామ శర్మ,** తండ్రి: కె. సత్యనారాయణ, డి.నెం. 41-5-25, పాత పోలీస్ స్టేషన్, కృష్ణలంక, విజయవాడ. **2. శ్రీమతి కూనపులి సునీత,** భర్త: శ్రీ కూనపులి సీతారామ శర్మ, డి.నెం. 41-5-25, పాత పోలీస్ స్టేషన్, కృష్ణలంక, విజయవాడ వారు చెల్లించవలసిన బకాయి మొత్తం **ది. 30.11.2017 నాటికి రూ. 35,37,677/-** (అక్షరాలా ముప్పై ఐదు లక్షల ముప్పై ఏడు వేల ఆరు వందల డెబ్బై ఏడు రూపాయలు మాత్రమే) నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించవలసినదిగా **తేది. 21.12.2017** న డిమాండ్ నోటీసు జారీ చేయబడింది.

ఋణగ్రహీత బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(4)కు ప్రకారం సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8 క్రింద తనకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ **తేదీ. 04-11-2025**న దిగువ పేర్కొన్న ఆస్తిని స్వాధీనము చేసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయునది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి చెల్లించవలసిన బకాయి మొత్తం **ది. 30.11.2017 నాటికి రూ. 35,37,677/-** (అక్షరాలా ముప్పై ఐదు లక్షల ముప్పై ఏడు వేల ఆరు వందల డెబ్బై ఏడు రూపాయలు మాత్రమే) మరిన్ని కాస్టలు, ఖర్చులు మరియు వడ్డీకి లోబడి వుండునని ఇందు మూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

తనఖా పెట్టిన సదరు ఆస్తుల విమోచనకు ఋణగ్రహీతలు వారికి నిర్దేశించిన కాల వ్యవధి సదరు చట్టములోని సెక్షన్ 13కు అనుబంధమైన సబ్ సెక్షన్(8) ప్రకారం కలిగియుందురనీ తెలియజేయడమైనది.

స్థిరాస్తి వివరములు

షెడ్యూల్-ఏ: కృష్ణాజిల్లా-520011, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్, ముత్యాలంపాడు, ఎన్.టి.ఎస్.నెం. 151, రెవెన్యూ వార్డు నెం. 15, బ్లాక్ నెం. 31, మున్సిపల్ వార్డు నెం. 46, ప్రస్తుత వార్డు నెం. 42, అసెస్‌మెంట్ నెం. 18559, కొత్త అసెస్‌మెంట్ నెం. 130305, ప్రస్తుత డి. నెం. 21-1-7ఎ లో గల "సాయిశ్రీ టవర్స్" అనే పేరు గల నివాస అపార్ట్‌మెంట్. **హద్దులు: ఉత్తరం:** యు. సీతమ్మ మరియు సీతారామరాజు గారి ఆస్తి, **దక్షిణం:** మున్సిపల్ రోడ్డు, **తూర్పు:** టి. వెంకటేశ్వరరాజు & వెంకట రామరాజు గారి ఆస్తి, **పడమర:** పాలేటి రత్నం గారి ఆస్తి. పై హద్దులలో ఉన్న 321.75 చదరపు గజాలు లేదా 269.02 చదరపు మీటర్లు విస్తీర్ణంలో 25.0 చదరపు గజాలు లేదా 20.90 చదరపు మీటర్లు అవిభక్త వాటా గల స్థలము.

షెడ్యూల్-బి: "సాయిశ్రీ టవర్స్" లోని గ్రౌండ్ ఫ్లోర్, 625-0 చదరపు అడుగుల ఆర్.సి.సి. ప్లింత్ ఏరియా మరియు అన్ని సౌకర్యాలు, సులభ హక్కులతో కూడిన కామన్ ఏరియా గల నివాస ఫ్లాట్ నెం. జిఎఫ్-1. **హద్దులు: ఉత్తరం:** యు. సీతమ్మ గారి ఆస్తి, **దక్షిణం:** ఫ్లాట్ నెం. జిఎఫ్-2 ఆస్తి, **తూర్పు:** టి. వెంకటేశ్వరరాజు & వెంకట రామరాజు గారి ఆస్తి, **పడమర:** పాలేటి రత్నం గారి ఆస్తి.

తేది: 04.11.2025 **అధీకృత అధికారి**
ప్రదేశము: విజయవాడ **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

यूनियन बैंक ऑफ इंडिया / యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ, లొకేటెడ్: 4వ అంతస్తు, ఆంధ్రా బ్యాంక్ భవనం, ఆర్.ఆర్. అప్పారావు వీధి, విజయవాడ, ఏపి-520001.

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తుల కొరకు)

(Rule 8(1) of Security Interest (Enforcement) Rules 2002)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 (2002 యొక్క యాక్ట్ నెం.54) ప్రకారము యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచి (79170) యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి సెక్షన్ 13(12)కు అనుబంధమైన రూల్ 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీత/తనఖాదారు: 1. శ్రీమతి యరబోతుల కోటేశ్వరి,** భర్త: యరబోతుల కోటేశ్వరరావు, డి.నెం. 24-21-22, సత్యసాయి అపార్ట్‌మెంట్, 2వ అంతస్తు, ఆశ్రమం వారి వీధి, బావజి పేట, విజయవాడ-520003. **2. శ్రీమతి యరబోతుల కోటేశ్వరి,** భర్త: యరబోతుల కోటేశ్వరరావు, డి.నెం. 23-24-31, బ్రహ్మయ్య పంతులు వీధి, ఎస్.ఎన్. పురం, విజయవాడ-520001. **3. శ్రీమతి యరబోతుల కోటేశ్వరి,** భర్త: యరబోతుల కోటేశ్వరరావు, డి.నెం. 42-5-20ఎ, బ్లాక్ నెం.96, ఫ్లాట్ నెం.2462, ముత్యాలంపాడు, అజిత్ సింగ్ నగర్, విజయవాడ-520015. **కో ఆబ్లిగెంట్/హామీదారు: శ్రీ యరబోతుల కోటేశ్వరరావు,** తండ్రి: సీతారామయ్య, డి.నెం. 24-21-22, సత్యసాయి అపార్ట్‌మెంట్, 2వ అంతస్తు, ఆశ్రమం వారి వీధి, బావజి పేట, విజయవాడ-520003 వారు చెల్లించవలసిన బకాయి మొత్తం **ది. 03.02.2025 నాటికి రూ. 23,37,960.42** (అక్షరాలా ఇరవై మూడు లక్షల ముప్పై ఏడు వేల తొమ్మిది వందల అరవై రూపాయల నలభై రెండు పైసలు మాత్రమే) నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించవలసినదిగా **తేది. 31.05.2025** న డిమాండ్ నోటీసు జారీ చేయబడింది.

ఋణగ్రహీత బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(4)కు ప్రకారం సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8 క్రింద తనకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ **తేదీ. 04-11-2025**న దిగువ పేర్కొన్న ఆస్తిని స్వాధీనము చేసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయునది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి చెల్లించవలసిన బకాయి మొత్తం **ది. 03.02.2025 నాటికి రూ. 23,37,960.42** (అక్షరాలా ఇరవై మూడు లక్షల ముప్పై ఏడు వేల తొమ్మిది వందల అరవై రూపాయల నలభై రెండు పైసలు మాత్రమే) మరిన్ని కాస్టలు, ఖర్చులు మరియు వడ్డీకి లోబడి వుండునని ఇందు మూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

తనఖా పెట్టిన సదరు ఆస్తుల విమోచనకు ఋణగ్రహీతలు వారికి నిర్దేశించిన కాల వ్యవధి సదరు చట్టములోని సెక్షన్ 13కు అనుబంధమైన సబ్ సెక్షన్(8) ప్రకారం కలిగియుందురనీ తెలియజేయడమైనది.

స్థిరాస్తి వివరములు

కృష్ణాజిల్లా-520015, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా పరిధి మరియు విజయవాడ జిల్లా రిజిస్ట్రార్ పరిధి, విజయవాడ, అజిత్ సింగ్ నగర్, ముత్యాలంపాడు, ఆర్.ఎస్. నెం. 17, బ్లాక్ నెం.96, ఫ్లాట్ నెం. 2462, వార్డ్ నెం. 54, పాత అసెస్‌మెంట్ నెం. 30186 కె/7ఎ, కొత్త అసెస్‌మెంట్ నెం. 1300010, పాత డోర్ నెం. 43-5-20 మరియు కొత్త డోర్ నెం. 42-5-20ఎ లో గల 66.66 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న ఆర్.సి.సి. గ్రౌండ్ ఫ్లోర్ భవనం శ్రీమతి యరబోతుల కోటేశ్వరి గారికి చెందినది. దీనికి సంబంధించిన డాక్యుమెంట్ నెం. 6717, తేదీ 28.06.2017. **హద్దులు: తూర్పు:** మహ్మద్ షహీనా సుల్తానా 40'-0", **ఉత్తరం:** మున్సిపల్ రోడ్డు, 15'-0", **పడమర:** ఫ్లాట్ నెం. 2461, 40'-0", **దక్షిణం:** ఫ్లాట్ నెం. 2451, 15'-0".

తేది: 04.11.2025 **అధీకృత అధికారి**
ప్రదేశము: విజయవాడ **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

यूनियन बैंक ऑफ इंडिया / యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ, 4వ అంతస్తు, ఆంధ్రా బ్యాంక్ భవనం, ఆర్.ఆర్. అప్పారావు వీధి, విజయవాడ, ఏపి-520001.

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరుచు ప్రకటన (30 రోజుల ప్రకటన)

(RULE 6(2)/RULE 8(6) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002)

ఋణగ్రహీతలు/కో ఆబ్లిగెంట్స్ / తనఖాదారులు / హామీదారులు:

ఋణగ్రహీత(లు): 1. మెస్సర్స్ ఎస్.ఆర్.కె ఎడ్యుకేషనల్ సొసైటీ, డి.నెం: 24/184, చాకిరేవుపాలెం, రమానాయుడుపేట, మచిలీపట్నం, ఆంధ్రప్రదేశ్- 521001. **2. మెస్సర్స్ ఎస్.ఆర్.కె ఎడ్యుకేషనల్ సొసైటీ,** దివిసీమ పాలిటెక్నిక్, డి.నెం: 181-1, ఆర్.సి.పురం, అవనిగడ్డ, ఆంధ్రప్రదేశ్- 521121. **తనఖాదారు(లు) & హామీదారు(లు): 1. మెస్సర్స్ ఎస్.ఆర్.కె ఎడ్యుకేషనల్ సొసైటీ,** డి.నెం: 24/184, చాకిరేవుపాలెం, రామానాయుడుపేట, మచిలీపట్నం, ఆంధ్రప్రదేశ్- 521001. **2. శ్రీ తీగల పైడి ప్రకాష్,** తండ్రి: లేట్ టి. మధుసూధన రావు, ఫ్లాట్ నెం: 101, అన్నపూర్ణ టవర్స్, ఆశ్రమం రోడ్డు, పటమట లంక, వెంకటేశ్వరపురం, విజయవాడ, ఆంధ్రప్రదేశ్- 520010. **3. శ్రీమతి తీగల శచీ దేవి,** భర్త: లేట్ టి. మధుసూధన రావు, హెచ్ నెం: 24/185, చకిరేవుపాలెం, రామానాయుడుపేట, సురేఖ అపార్ట్‌మెంట్స్ ఎదురుగా, మచిలీపట్నం, కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్- 521001. **4. శ్రీ అడపాలా ఉదయ భాస్కర రావు,** తండ్రి: ఎ. సుబ్బారావు, డి.నెం: 4/298/6, రాజుపేట, మచిలీపట్నం-521001. **5. శ్రీమతి నూకల ఉమా బాల,** భర్త: ఎన్. వెంకట రమణ రావు, 24/185, చాకిరేవుపాలెం, రామాణాయుడుపేట, మచిలీపట్నం-521001. **6. శ్రీమతి తీగల వాత్సల్య ప్రకాష్,** తండ్రి: శ్రీ తీగల పైడి ప్రకాష్, హెచ్ నెం: 24/184, చిలురే వారి వీధి, సురేఖ అపార్ట్‌మెంట్స్ ఎదురుగా, రామానాయుడుపేట, మచిలీపట్నం, కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్- 521001. **7. మెస్సర్స్ ఎస్.ఆర్.కె ఎడ్యుకేషనల్ సొసైటీ,** దివిసీమ పాలిటెక్నిక్, డి.నెం: 181-1, ఆర్.సి. పురం, అవనిగడ్డ, ఆంధ్రప్రదేశ్- 521121. **8. శ్రీ తీగల పైడి ప్రకాష్,** తండ్రి: లేట్ టి. మధుసూధన రావు, ఫ్లాట్ నెం: 402, ఎలైట్ హైట్స్, ఆంధ్ర లయోలా కాలేజ్ వెనుక వైపు, విజయవాడ, ఆంధ్రప్రదేశ్- 520008. **9. శ్రీ అడపాల ఉదయ భాస్కర రావు,** తండ్రి: ఎ. సుబ్బారావు, డి.నెం: 21/489-1, లక్ష్మణరావుపురం, ఆశీర్వాద్‌పురం రోడ్డు, చిలకలపూడి, మచిలీపట్నం, కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్- 521002. **10. శ్రీమతి నూకల ఉమా బాల,** భర్త: ఎన్. వెంకట రమణ, హెచ్ నెం: 14/156 ఇ, నారాయణపురం, మచిలీపట్నం, కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్- 521001. **11. శ్రీ వంగిపురపు లక్ష్మీ బాల సుబ్రహ్మణ్యం,** తండ్రి: శ్రీ వి. లక్ష్మీ పాప రాజు, డి.నెం: 1-380, ఓల్డ్ ఎల్.ఐ.సి, అవనిగడ్డ, కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్-521121. **12. శ్రీ తీగల జగన్నాధ రావు,** తండ్రి: శ్రీ టి. మధుసూదన రావు, ఫ్లాట్ నెం: 202, రీజెన్సీ స్క్వేర్ అపార్ట్‌మెంట్స్, వివేకానంద నగర్, వీధి నెం. 8, హబ్సిగూడ, హైదరాబాద్, తెలంగాణ- 500007.

విషయం: సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచి (79170) వారికి మెస్సర్స్ ఎస్.ఆర్.కె ఎడ్యుకేషనల్ సొసైటీ మరియు శ్రీ పైడి ప్రకాష్ కి చెందిన బకాయి వసూలు కొరకు మీకు చెందిన ఆస్తి అమ్మకం.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, **అస్సెట్ రికవరీ బ్రాంచి (79170),** సెక్యూర్డ్ క్రెడిటార్, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002లోని సెక్షన్ 13(2) క్రింద **ది. 29.04.2024** తేదీన జారీ చేసిన డిమాండ్ నోటీసు ద్వారా అందులో పేర్కొన్న సమయంలోగా బకాయిలు చెల్లించాలని మిమ్మల్ని కోరడమైనది. మీరు ఆ నోటీసులో నిర్దేశించిన గడువులోగా దాన్ని పాటించడంలో విఫలం అయినందున అధీకృత అధికారి సదరు చట్టంలోని సెక్షన్ 13(4) మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 6 / 8తో కలిపి **ది. 20-09-2024**న సెక్యూర్డ్ ఆస్తులను లాంఛనాత్మకంగా స్వాధీనం చేసుకున్నారు.

సెక్యూర్డ్ ఆస్తిని లాంఛనాత్మకంగా స్వాధీన పరచుకున్న తర్వాత కూడా, మీరు బ్యాంక్‌కు చెల్లించవలసిన బకాయి మొత్తమును మీరు చెల్లించలేదు. అందువలన, ఈ నోటీసు తేదీ నుండి 30 దినములు తర్వాత దిగువ తెలిపిన ఆస్తిని ఈ-వేలం ద్వారా విక్రయించవలసిన అవసరం ఏర్పడినది. ఈ-వేలం యొక్క తేదీ మరియు సమయం, ఆస్తి యొక్క రిజర్వ్ ధర మరియు ఈ-వేలం నిర్వహించబడే సర్వీస్ ప్రొవైడర్ వివరాలు మీకు విడిగా తెలియజేయబడతాయి.

అందువల్ల, మీరు అమ్మకపు నోటీసు ప్రచురణ తేదీకి ముందే బ్యాంక్‌కు చెల్లించాల్సిన మొత్తాన్ని, తదుపరి వడ్డీ, ఖర్చులు, ఛార్జీలు మరియు బ్యాంక్ చేసిన వ్యయాలతో సహా చెల్లిస్తే, ఆస్తి అమ్మకం కోసం ఎటువంటి తదుపరి చర్యలు తీసుకోబడవు మరియు చట్టంలోని సెక్షన్ 13(8) లో పేర్కొన్నట్లుగా మీరు మీ ఆస్తిని విముక్తి చేసుకోవచ్చు.

షెడ్యూల్ ఆస్తి

తనఖా పెట్టబడిన ఆస్తుల వివరాలు దిగువ వివరించబడ్డాయి:

ఆస్తి-1: ఆంధ్రప్రదేశ్, కృష్ణాజిల్లా, అవనిగడ్డ మండలం, రామచంద్రాపురం గ్రామపంచాయితీ, మోదుమూడి గ్రామం, కోడూరు రోడ్డు, దివిసీమ పాలిటెక్నిక్ కాలేజ్ భవనాలు, ఆర్.ఎస్.నెం.166/9, 166/10, డి.నెం.3-337లో ఎకరా 3.00 సెంట్లు లేదా 14520 చ.గ.లలో భూమి & భవనం (ఆర్.సి.సి కాలేజ్ భవనం (4 బ్లాకులు) & అసంపూర్తిగా నిర్మించిన జి.ఐ షీట్ రూఫ్డ్ ఆడిటోరియం షెడ్) మెస్సర్స్ ఎస్.ఆర్.కె ఎడ్యుకేషనల్ సొసైటీ కి ప్రాతినిధ్యం వహిస్తున్న సెక్రటరీ శ్రీ టి. పైడి ప్రకాష్, తండ్రి: లేట్ టి.మధుసూధనరావు గారి పేరున కలదు. హద్దులు: **షెడ్యూల్ ఏ:** (రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం: 934/2005, తేదీ 23/06/2005, విస్తీర్ణం-ఎకరా 1.25 సెంట్లు) **తూర్పు:** బి. రాంబాబు గారి ఆస్తి, **పడమర:** సనక బాపయ్య & కొనుగోలుదారుల ఆస్తి, **ఉత్తరం:** కె. గోపాల కృష్ణయ్య గారి ఆస్తి, **దక్షిణం:** డ్రైనేజీ కాలువ. **షెడ్యూల్ బి:** (రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం: 26/2007, తేదీ 08/01/2007, విస్తీర్ణం-ఎకరా 0.60 సెంట్లు) **తూర్పు:** పంచాయతీ రోడ్డు, **పడమర:** బి. రాంబాబు గారి ఆస్తి, **ఉత్తరం:** అమ్మిన వారి ఆస్తి, **దక్షిణం:** డ్రెయిన్ & 40 అడుగుల వెడల్పు గల ఆర్ & బి రోడ్డు. **షెడ్యూల్ సి:** (రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం: 3275/2007, తేదీ 26/12/2007, ఐటమ్-1 విస్తీర్ణం-ఎకరా 0.59 సెంట్లు) **తూర్పు:** టి. పైడి ప్రకాష్ గారి ఆస్తి, **పడమర:** టి. పైడి ప్రకాష్ గారి ఆస్తి, **ఉత్తరం:** ఐటమ్ 2, **దక్షిణం:** డ్రైనేజీ కాలువ. **షెడ్యూల్ డి:** (రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం: 3275/2007, తేదీ 26/12/2007, ఐటమ్-2 విస్తీర్ణం-ఎకరా 0.56 సెంట్లు) **తూర్పు:** పంట బోదే, **పడమర:** టి. పైడి ప్రకాష్ గారి ఆస్తి, **ఉత్తరం:** కె. గోపాల కృష్ణయ్య గారి ఆస్తి, **దక్షిణం:** టి. పైడి ప్రకాష్ గారి ఆస్తి.

ఆస్తి 2: ఆంధ్రప్రదేశ్, కృష్ణాజిల్లా, మచిలీపట్నం (మండలం), పోతేపల్లి (గ్రామం), ఆర్.ఎస్. నెం. 30/2, డి.నెం. 3-31/1 సమీపంలో విస్తీర్ణం ఎకరా 1.52 సెంట్లు లేదా 7356.80 చ.గ.లలో గల నివాస ఖాళీ భూమి శ్రీ టి. పైడి ప్రకాష్, తండ్రి: లేట్ టి. మధుసూధన రావు గారికి చెందినది. హద్దులు: (పార్టీషియన్ డీడ్ నెం: 6975/2012, తేది: 25.08.2012) **తూర్పు:** పిప్పల నాంచారయ్య గారి ఆస్తి, **పడమర:** షెడ్యూల్ సి ఆస్తి (తీగల మెహర్ వెంకట కృష్ణ), **ఉత్తరం:** ఎస్. రామ స్వామి గారి ఆస్తి, **దక్షిణం:** రోడ్డు.

ఆస్తి 3: ఆంధ్రప్రదేశ్, కృష్ణాజిల్లా, అవనిగడ్డ మండలం, రామచంద్రాపురం గ్రామ పంచాయతీ, మోదుమూడి గ్రామం, కోడూరు రోడ్డు, అవనిగడ్డ, ఆర్.ఎస్. నెం. 143/3, 143/4, 143/6, 143/7 నందు డి.నెం. 1-185, దివిసీమ పాలిటెక్నిక్ కాలేజ్, హాస్టల్ భవనాలు, విస్తీర్ణం ఎకరా 1.97 సెంట్లు లేదా 9534.80 చ.గ.లు (ఎకరా 0.21 సెంట్లు + ఎకరా 1.54 సెంట్లు + ఎకరా 0.22 సెంట్లు = ఎకరా 1.97 సెంట్లు)లలో మెస్సర్స్ ఎస్.ఆర్.కె ఎడ్యుకేషనల్ సొసైటీ కి ప్రాతినిధ్యం వహిస్తున్న సెక్రటరీ శ్రీ టి. పైడి ప్రకాష్, తండ్రి: లేట్ టి. మధుసూధన రావు గారి పేరున ఉన్న భూమి మరియు అసంపూర్తిగా నిర్మించిన మూడు అంతస్తుల జి+2 ఆర్.సి.సి. హాస్టల్ భవనాలకు హద్దులు: **షెడ్యూల్ ఇ:** (రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం: 1118/2007, తేదీ 20/06/2007, విస్తీర్ణం - ఎకరా 0.88 సెంట్లలో ఎకరా 0.22 సెంట్లు) **తూర్పు:** ఆర్ & బి రోడ్డు, **పడమర:** ఎం. కృష్ణారావు గారి ఆస్తి, **ఉత్తరం:** కె. కోటేశ్వర రావు గారి ఆస్తి, **దక్షిణం:** కొనుగోలుదారుల ఆస్తి. **షెడ్యూల్ ఎఫ్:** (రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం: 840/2004, తేదీ 03/08/2004, విస్తీర్ణం - ఎకరా 0.88 సెంట్లలో ఎకరా 0.21 సెంట్లు) **తూర్పు:** రోడ్డు, **పడమర:** బి. ధనలక్ష్మి గారి ఆస్తి, **ఉత్తరం:** కె. భద్రయ్య గారి ఆస్తి, **దక్షిణం:** కె. సుబ్రహ్మణ్యం గారి ఆస్తి. **షెడ్యూల్ జి:** (రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం: 841/2004, తేదీ 03/08/2004, ఐటమ్-1 విస్తీర్ణం - ఆర్.ఎస్. నెం. 143/4లో ఎకరా 0.21 సెంట్లు, ఆర్.ఎస్. నెం. 143/7లో ఎకరా 0.64 సెంట్లు) **తూర్పు:** రోడ్డు, **పడమర:** బి. ధనలక్ష్మి గారి ఆస్తి, **ఉత్తరం:** కె. కోటేశ్వరమ్మ గారి ఆస్తి, **దక్షిణం:** కె. సంపూర్ణమ్మ గారి ఆస్తి & ఐటమ్ 2. **షెడ్యూల్ హెచ్:** (రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం: 841/2004, తేదీ 03/08/2004, ఐటమ్-2 విస్తీర్ణం - ఆర్.ఎస్. నెం. 143/7లో ఎకరా 0.69 సెంట్లు) **తూర్పు:** రోడ్డు, **పడమర:** ఎం. శివ పార్వతి & బి. ధనలక్ష్మి గార్ల ఆస్తి, **ఉత్తరం:** కె. సుబ్రహ్మణ్యం గారి ఆస్తి, **దక్షిణం:** ఎం. శివ పార్వతి గారి ఆస్తి. సొసైటీ యొక్క ల్యాబ్ పరికరాలు, ఫర్నిచర్ మరియు ఇతర చరాస్తులు మరియు రావలసిన బకాయిల తనఖా.

తేది: 30-10-2025 **అధీకృత అధికారి**
ప్రదేశము: విజయవాడ **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

పేర్ని నాని వ్యాఖ్యలకు ఖండన

ప్రజాశక్తి-తోట్లవల్లూరు : సీఎం చంద్ర బాబు, లోకేష్‌పై నోరు పారేసుకుంటున్న పేర్ని నాని నోరు అదుపులో పెట్టుకోవాలని రాష్ట్ర గౌడ కార్పొరేషన్ వీరంకి వెంకట గురుమూర్తి హెచ్చరించారు. యువగళం పేరుతో లోకేష్ చేసిన యాత్రలపై నాని చేసిన వ్యాఖ్యలకు గురుమూర్తి ఒక ప్రకటనలో స్పందించారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్, మంత్రి లోకేష్లు కేంద్ర ప్రభుత్వ సాయంతో ప్రపంచంలోనే అతిపెద్ద సంస్థ అయిన గూగుల్ డేటా సెంటర్ను విశాఖపట్నం తీసుకువచ్చి యావత్ ప్రపంచమే నివ్వెరపోయేలా చేశారన్నారు. ఎవరి పాలనలో ప్రజలకు మంచి జరుగుతుందో తెలుసుకుని, వాస్తవాలు మాట్లాడాలని హితవు పలికారు.

పాడి రైతుల ఆదాయం పెంచేందుకు కృషి : కలెక్టర్

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : పాడి పరిశ్రమ, కోళ్ల పెంపకం అభివృద్ధిలో పశు వైద్యుల పాత్ర ఎంతో ఘనమైనదని, ప్రజల జీవనోపాదులను మెరుగుపర చడంలో మరింత కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డికే బాలాజీ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లోని పి జి ఆర్ ఎస్ సమావేశ హాలులో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాతీయ పశువుల మిషన్ శాస్త్రీయ నిర్వహణ గొర్రెలు, మేకల పెంపకం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. పశుసంవర్ధక శాఖ జిల్లా అధికారి చిన నరసింహులు, ఆ శాఖ చేపడుతున్న వివిధ సంక్షేమాభి వృద్ధి కార్యక్రమాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఒక దేశ స్థూల దేశీయోత్పత్తి(జిడిపి) పెరుగుదలలో పాడి, కోళ్ల పరిశ్రమ కీలక పాత్ర పోషిస్తుందన్నారు. ఇది ప్రజల జీవనోపాదులను పెంపొందించడంలో ముఖ్య భూమిక పోషిస్తుందని, ఎన్నో కుటుం బాలను పేదరికం నుంచి విముక్తి కలిగించేందుకు పశుసంవర్ధక శాఖ అధికారుల కృషి అభినందనీయమన్నారు. జిల్లాలో పాల ఉత్పత్తులను గణనీయంగా పెంచి రైతులకు అధిక ఆదాయాన్ని పెంచే విధంగా మరింత కృషి చేయాలన్నారు. ఆ దిశగా పశు పోషకులను ప్రోత్సహించాలని, వారికి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. పశువుల్లో ఆరోగ్య సమస్యలు సంభవించకుండా ప్రివెంటివ్ హెల్త్ కేర్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. పాడి పరిశ్రమను విస్తరించుకునే ఆసక్తిగల వారిని గుర్తించి డిఆర్డిఎ పిడి దృష్టికి తీసుకురావాలని, తద్వారా అట్టివారికి ఉన్నతి, స్త్రీనిధి, పీఎంఈజీపి వంటి పథకాల ద్వారా రాయితీలతో కూడిన రుణాలను అందించి పాడి పరిశ్రమ అభివృద్ధికి చేయూతనందిస్తామన్నారు. పశుసంవర్ధక శాఖ ఉపసంచాలకులు నాగభూషణం, శ్రీనివాసరావు, డిఆర్డిఎ పీడీ హరిహరనాథ్, డిఎంహెచ్వో డాక్టర్ యుగంధర్, మత్స్య శాఖాధికారి అయ్యా నాగరాజు పాల్గొన్నారు.

హోటల్‌లో అగ్నిప్రమాదం

ప్రజాశక్తి-మోపిదేవి : మోపిదేవిలో ప్రధాన గుడిసెంటర్లోని గురు వారం రాత్రి శంకర్ విలాస్ హోటల్ లో గ్యాస్ బండ లీకేజీ కారణంగా మంటలు అదుకు న్నాయి. గ్యాస్ బండ లీకేజీ కారణంగా మంటలు అంటుకొని పెద్ద ఎత్తున హోటల్లో వ్యాపించడంతో ప్రజలు భయభ్రాంతులకు గురై పరుగులు తీశారు. సమాచారం అందుకున్న అవనిగడ్డ ఫైర్‌సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని మంటలు ఆర్పివేశారు. ఈ అగ్ని ప్రమాదంలో హోటల్లో వంటసామాగ్రి అగ్నికి ఆహుతి కాగా, ఎలాంటి ప్రాణాపాయం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

మహారాజశ్రీ ఎ.పి. కో-ఆపరేటివ్ ట్రిబ్యునల్ విజయవాడ వారి ఎదుట
O.P. No. 84/2025
Between:
Peoples MACCS Ltd., Vijayawada
Rep.by its Authorized Signatory – పిటీషనర్
మరియు
వల్లంకొండ రామ్మోహన్‌రావు (లేట్)
(Rep.by its L.Rs. i.e., Respondent 2 to 5)
వల్లంకొండ సునీత మరియు 5 ఇతరులు
– రెస్పాండెంట్స్
ఆర్డర్ V, రూలు 20, సివిల్ ప్రొసీజర్ కోడ్‌ను అనుసరించి జారీ చేసిన నోటీసు
To:
R7 పోతబోయిన సూర్యప్రకాష్ రావు, S/o. తాతారావు, R/o. డోర్.నెం. 32-42-70, రామాలయం వీధి, చైతన్య టెక్నో స్కూల్ ప్రక్కన, మారుతీ నగర్, విజయవాడ-520004.
పై పిటీషన్‌లో 7వ ప్రతివాది అయిన మీ హాజరు నిమిత్తము ది. 24-11-2025న ఉదయం 10-30 గం॥లకు మీరు స్వయంగా కానీ లేదా మీ తరుపున సరైన వకాలత్ పొందిన న్యాయవాది ద్వారా కానీ పై కోర్టు వారి ఎదుట హాజరై పై పిటీషన్‌లో మీ అభ్యంతరాలను తెలియజేసుకోవలెను లేని ఎడల పిటీషన్ మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియ జేయడమైనది.
(By order of the Hon'ble AP Co-operative Tribunal, Vijayawada)
ఇట్లు
C.V. సుబ్రహ్మణ్యేశ్వరరావు, న్యాయవాది, గాంధీనగర్, విజయవాడ-3.
సెల్: 93999 75668

CHANGE OF NAME
I KILARU HANUMANTHA RAO(Old name) S/o KILARU SATYANARAYANA H-no:1-182, BC, OC Area Polampalli(Village)Vatsavai(Mandal) District NTR, State Andhara Pradesh. I have changed my name as KILARU HANUMANTH RAO. Here ofter my name known as KILARU HANUMANTH RAO S/o. KILARU SATYANARAYANA.

CHANGE OF NAME
I **Danda Ramalingareddy**, S/o Danda Narayana Reddy, resident of D.No. 16-127-34, Krishnaveni School Road, Patamata, Vijayawada Urban, NTR District-520010. I changed my son name **Danda Raghavendra** (Old Name) to **Danda Raghavendra Reddy**. Here-after my Son Name is known as **Danda Raghavendra Reddy.**

పాస్‌పోర్ట్ పోయినది
ఎన్టీఆర్ జిల్లా, నందిగామ మండలం చందాపురం గ్రామవాస్తవ్యులు డబ్బర శ్వేత చెందిన ఒరిజినల్ పాస్ పోర్ట్ పోయినది. నవంబరు 5 తేదిన బుధవారం ఇంటి నుండి నందిగామ గాంధీ సెంటర్ కు జిరాక్స్ నిమిత్తము పై వెళ్ళుతుండగా మార్గ మధ్య లో పాస్ పోర్ట్ జారి పోయినది. పాస్ పోర్ట్ నెం. **Z4699269.** ఆధార్ నెం.5274 1463 6128. సదరు పాస్‌పోర్ట్ దొరికిన వారు సెల్ నెం. 94416 42222కు ఫోన్ చేసి అందజేయగలరు. తగిన పారితోషికం ఇవ్వబడును.

సిపిని కలిసిన డిసిపి

ప్రజాశక్తి-విజయవాడ : విజయవాడ నగర పోలీసు కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబును నూతన ట్రాఫిక్ డిప్యూటీ కమిషనర్ షిరీన్ బేగం మర్యాదపూర్వకంగా కలిశారు. నవంబర్ ఒకటవ తేదీన రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన సాధారణ బదిలీల నేపథ్యంలో గుంటూరు, తాడేపల్లి వర్క్ కార్యాలయంలో సర్వే కమిషనర్ గా విధులు నిర్వహిస్తున్న షిరీన్ బేగంను ఎన్.టి.ఆర్.జిల్లా ట్రాఫిక్ డిప్యూటీ పోలీసు కమిషనర్‌గా బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా గురువారం షిరీన్ బేగం వ్యాస్ కాంప్లెక్స్ లోని ట్రాఫిక్ కార్యాలయంలో ట్రాఫిక్ డిప్యూటీ పోలీసు కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం నగర పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖరబాబును మర్యాదపూర్వకంగా కలిశారు.

ప్రమాద బీమా చెక్కు అందజేత

ప్రజాశక్తి-గూడూరు : గూడూరు మండలం ఆకుమర్రు గ్రామంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన బొల్లా రామ్మోహన్రావు టిడిపి క్రియాశీలక సభ్యత్వం ఉండడంతో ఇన్సూరెన్స్ ఐదు లక్షల రూపాయల చెక్కును పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ గురువారం వారి కుటుంబ సభ్యులకు అందజేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆకుమర్రు గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా బొల్లా రామ్మోహన్రావు పార్టీకి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో గూడూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పోతన స్వామి, ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకులు గోపి నాగబాబు, మాజీ ఎంపీపీ కాసగాని శ్రీనివాసరావు,బొల్లా రాజేష్, గంజాల కృష్ణమోహన్, మురల హరి, తదితరులు పాల్గొన్నారు.

చెక్కు అందిస్తున్న ఎంఎల్ఏ కాగిత కృష్ణప్రసాదు

దావా సమను ప్రకటన
మహారాజశ్రీ 1వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి నూజివీడు వారి కోర్టులో
ఓ.ఎస్.నెం.172/2023
వల్లెపు మహేశ్వరి మరియు ఇంకొకరు ...వాదులు
మరియు
మొక్కపాటి గోవర్ధనరావు ...ప్రతివాది
వాదులు మీపై పైకోర్టులో దావా దాఖలు జేసినారు. సదరు దావాలో మీరు ప్రతివాది అయివున్నారు. సదరు దావా ది.27-11-2025న మీ హాజరు కొరకు వాయిదా కలదు. కాబట్టి మీరు వాయిదా రోజున స్వయంగా గాని, మీ తరపు న్యాయవాది ద్వారా గాని పై కోర్టుకు హాజరు కావలెను. లేనిచో కోర్టు వారు మీ వాదన లేకుండా తగు ఉత్తర్వులు ఇవ్వగలవారు.
ప్రతివాది అడ్రెస్ : మొక్కపాటి గోవర్ధనరావు, తండ్రి పేరు : జగన్నాధం, వయస్సు 45 సం॥లు, బాపులపాడు గ్రామం మరియు మండలం, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం.
వాకా రాజకుమార్
నూజివీడు న్యాయవాది, నూజివీడు
తేది.05-11-2025 సెల్: 9441 30 9441

IN THE COURT OF THE IST ADDL. DISTRICT JUDGE, GUNTUR
O.S. No. 619/2015
Between:
Dundi Pedavenkata Reddy .... Plaintiff
And
Ghanta Punna Rao & others...Defendants
To,
D5 : Kanchibhatla Kanakadurga, W/o Punnaiah Sastry, R/o Door No. 18-3-7, 1st Lane, Kedareswara Pet, Vijayawada.
పై నెంబరు దావాలో 5వ ప్రతివాదికి PWI Chief Affidavit పంపించగా 5వ ప్రతివాది PWI Chief Affidavit తీసుకొనకుండా కాలయాపన చేయుచున్న ందువలన పేపరు పబ్లికేషన్ నిమిత్తం ది. 12-11-2025కి వాయిదా వేసినారు. కావున 5వ ప్రతివాది వాయిదా రోజు ఉదయం 10-30 గం.లకు పై కోర్టువారి ఎదుట హాజరై తనకు గల ఆక్షేపణలు తెలుపు కొనవలెను. లేని యెడల పరోక్షముందు తీర్మానించుట.
ఇట్లు
జి.సీతారామిరెడ్డి,
అడ్వకేట్ ఫర్ ప్లెయింటిఫ్, గుంటూరు.

దస్తావేజు పోయింది
ఎన్.టి.ఆర్.జిల్లా, తిరువూరు మండలం, లక్ష్మీ పురం కాపురస్తురాలు అరిశేపల్లి లక్ష్మి వైఫ్ ఆఫ్ బసవయ్య అను నాకు లక్ష్మీపురం రెవిన్యూ గ్రా మములోని ఆర్.యస్. నెం. 187/2 దాఖలా య.0.92 సెంట్ల భూమి వున్నది. సదరు భూమి ని లోగడ నేను రావి బుచ్చయ్య గారి వద్ద ది. 13-08-1982వ తేదీన వ్రాయించుకోబడి తిరువూరు స.రి. ఆఫీ 1వ పుస్తకము ద.నెం. 636/ 1996 రూ॥ రిజిష్టీ పొందియున్నాను. సదరు దస్తావేజు ఒరిజినల్ ను నేను తిరువూరు పట్టణ ములో ఫోటోస్టాట్ తీయించే నిమిత్తము ది. 20- 10-2025వ తేదీన తీసుకుని వెళ్ళుచుండగా మార్గమధ్యలో ఒరిజినల్ దస్తావేజు ఎచ్చటనో పోయినది. సదరు ఒరిజినల్ దస్తావేజు ఎంతవెతకినను ప్రయోజనము కనిపించలేదు. సదరు దస్తావేజును మేము ఏవిధమైన ప్రభుత్వ మరి యు ప్రయివేటు బ్యాంకులలో తాకట్టుపెట్టలేదు. కావున సదరు దస్తావేజు ఎవరికైనా దొరికిన యెడల 8179322448 సెల్ నెంబర్ కు సమాచారం ఇవ్వగలరు.
ఇట్లు
అరిశేపల్లి లక్ష్మి
సెల్,8179322448.

ప్రకటన
ఖమ్మం జిల్లా సత్తుపల్లి VI ADJ గారి కోర్టునందు
దావా నెం. DOP 16/25
Between
1. కారుమంచి అనూష
2. కారుమంచి యశస్వి మహ
Petitioner No.2 మైనర్ Rep.by her mother and natural guardian i.e పిటీషనర్ No.2
..... పిటిషనర్స్
Vs
కారుమంచి పాపారావు .... రెస్పాండెంట్
To : కారుమంచి పాపారావు, సన్నాఫ్ లేటు సత్యనారాయణ, వయస్సు 56, వృత్తి వ్యవసాయం R/o చింతలపాడు గ్రామం, తిరువూరు మండలం, ఎన్టీఆర్ జిల్లా.
ఇందుమూలముగా పైన తెలిపిన వారు కారుమంచి పాపారావు s/o లేటు సత్యనారాయణ చింతలపాడు గ్రామం, తిరువూరు మండలం, ఎన్టీఆర్ జిల్లా గారికి తెలియజేయునది ఏమనగా మీమీద పిటీషనర్స్ వేసిన మనోవర్తి దావా DOP 16/25 లో మేము నోటీసు పంపినా మీకు అందలేదు. కావున కోర్టువారి ఉత్తర్వులతో ఈ నోటీసు ద్వారా తెలియజేయునది ఏమనగా ది. 24-11-2025న పై నెంబరు గల దావా, పైన తెలిపిన కోర్టులో మీ హాజరు నిమిత్తం కలదు. కావున ఆరోజు ఉదయం 10:30 గం.లకు పైన తెలిపిన కోర్టు నందు మీరు తప్పక హాజరు కాగలరు. లేనియెడల మీ సమక్షములో విచారించబడును.
కోర్టు వారి ఉత్తర్వులతో
వాయిదా తేది: 24- 11- 2025
ఇట్లు
చింతనిప్పు వెంకట్,
జూపూడి కిరణ్ రంజని, MA LLB
అడ్వకేట్స్.

'అంతరిక్ష కేంద్రాలు, జీవనం'పై విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : అంతరిక్షంలో మనుషులు ఎలా జీవిస్తారు... ఆహారం, నీరు, ప్రాణ వాయువు, నివాస వ్యవస్థల నిర్వహణ వంటి అంశాలను విద్యార్థులకు సులువుగా అర్థమయ్యే రీతిలో ఎస్‌డిఎస్‌సి షార్, ఇస్రో మాజీ డైరెక్టర్, విజ్ఞాన్ యూనివర్సిటీ మాజీ వైస్ ఛాన్సలర్ పద్మశ్రీ డాక్టర్ ఎం.వై.ఎస్.ప్రసాద్ వివరించారు. శేషాద్రిరావు గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం ఆయన చివరి సంవత్సర ఇంజనీరింగ్ విద్యార్థినీ, విద్యార్థుల ఉద్దేశిస్తూ 'అంతరిక్ష కేంద్రాలు, అంతరిక్ష జీవనం' అనే అంశంపై మాట్లాడారు. భూమి చుట్టూ ఉన్న వివిధ రకాల కక్ష్యల గురించి వివరించారు. వాటి గమ్యం, తీరును ఉద్దేశిస్తూ మానవ అంతరిక్ష ప్రయాణ దశలు, అంతరిక్ష కేంద్రాలు, వాటి నిర్మాణానికి కారణమైన కీలక అంశాలను విశదీకరించారు. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం ఐఎస్ఎస్ నిర్మాణ రూప కల్పన నేపథ్యంలో నిగూఢమైన సాంకేతిక అంశాలను కళ్ళకు కట్టినట్లు లఘు చిత్రాల ద్వారా వివరించారు. అంతరిక్షంలో జరిగే క్రిటికల్ రిపేర్ స్పేస్ వాక్స్ గూర్చి తెలిపారు. అంతరిక్ష కేంద్రాలు వాటిని గురించిన అంశాలు ఇంజనీరింగ్ విద్యాశాలలో ఎంతో ముఖ్య భూమిక వహిస్తాయని ఆయన తెలిపారు. అనంతరం ఆయన్ను కళాశాల తరపున సన్మానించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బుర్రా కరుణ కుమార్ అధ్యక్ష తన డైరెక్టర్ పి.సిద్ధయ్య, యాజమాన్య సలహాదారు డాక్టర్ పి.రవీంద్రబాబు, వైస్ ప్రిన్సిపాల్ ఎకడమిక్స్ డాక్టర్ ఎం.ఆర్.సి. హెచ్.శాస్త్రి, పి.జి.సి.ఆర్.డి డైరెక్టర్ డాక్టర్ జి.వి.ఎస్.ఎన్.ఆర్.వి.ప్రసాద్ పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-గూడూరు : పెడన మండలం మడక గ్రామంలో పౌర సరఫరాల సంస్థ రైతు సేవా కేంద్రాల ద్వారా ఏర్పాటైన ధాన్యం కొనుగోలు కేంద్రాను పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణప్రసాద్ గురువారం ప్రారంభించారు. జడ్పీటీసీ అజ్జా నగేష్ , వ్యవసాయ శాఖ అధికారులు, కూటమి మండల నాయకులు, రైతులు పాల్గొన్నారు.

నేడు మెగా జాబ్‌మేళా

ప్రజాశక్తి-విజయవాడ : ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ ద్వారా ఈనెల 7న శు క్రవారం ఎస్ఆర్ఆర్ కళాశాలలో ఉదయం 8.30 గం నుండి జరిగే మెగా జాబ్ మేళాలో విజయవాడ నుండే కాక చుట్టుపక్కల ప్రాంతాల నుండి కూడా యువత పెద్ద ఎత్తున పాల్గొని ఉపాధి పొందాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు.

రన్నింగ్, కరాటేలో ఉయ్యూరు విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-ఉయ్యూరు : స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆటలపోటీలు, నేషనల్ ఓపెన్ కరాటే చాంపియన్ షిప్ పోటీల్లో ఉయ్యూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినులు ప్రథమ స్థానం సాధిం చారు. స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో గుడివాడ ఎన్టీఆర్ స్టేడియంలో జరిగిన జిల్లా స్థాయి పోటీల్లో 6వ తరగతి విద్యార్థిని ఎం. సాయిలక్ష్మి 600 మీటర్లు, 400 మీటర్ల పరుగుపందెంలో ప్రథమ స్థానం సాధించి, శ్రీకాకుళం జిల్లా పలాసలో జరిగే రాష్ట్రస్థా యి పోటీలకు ఎంపికైంది. విజయవాడ దలో జరిగిన ఓపెన్ కరాటే చాంపియన్షిప్ అం డర్ 14 విభాగంలో కె.వరసిద్దిక జాతీయ స్థాయిలో ప్రథమస్థానం సాధించింది. ఈసం దర్భంగా పాఠశాలలో గురువారం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ప్రధానోపాధ్యా యుడు నాగేశ్వరరావు విద్యార్థులను, శిక్షణ నిచ్చిన వ్యాయామ ఉపాధ్యాయుల ను అభినందించారు.

దుర్వాసన భరించలేకున్నాం...

- ఊర్మిళానగర్ మెయిన్ డ్రైనేజీ వద్ద నిలిచిపోతున్న వ్యర్థాలు
- ఇళ్లల్లో ఉండలేకపోతున్నామని స్థానికుల ఆవేదన
- స్పందించని విఎంసి అధికారులు

ప్రజాశక్తి-విజయవాడ సిటీ: భవానీపురం చర్చి సెంటర్ నుంచి ఊర్మిళానగర్ మీదుగా కబేళా అవుట్ ఫాల్ డ్రైయిన్ చేరుకునే మెయిన్ డ్రైయిన్ నుంచి భరించలేని దుర్వాసన వెదజల్లుతుందంటూ 43వ డివిజన్ ప్రజలు వాపోతున్నారు. మెయిన్ డ్రైయిన్‌లో చెత్త, వ్యర్థ పదార్థాలు రోజుల తరబడి తొలగించకపోవడంతో దుర్గంధం వెదజల్లుతుందంటూ స్థానికులు తమ గోడు వెలబుచ్చుకుంటున్నారు. ఇప్పటికే పలుమార్లు శానిటరీ సిబ్బంది, స్థానిక కార్పొరేటర్‌ని కలిసి సమస్య తెలియజేసినా తాత్కాలిక చర్యలతో ఉపశమనం కల్పిస్తున్నారు గాని శాశ్వత పరిష్కారం చూపడం లేదంటూ మండిపడుతున్నారు. ముఖ్యంగా ఊర్మిళా నగర్ ప్రధాన రహదారి గుండా వెళ్లే మెయిన్ డ్రైయిన్ మాదాల వెంకటేశ్వర్లు వీధి వద్ద ఉన్న కల్వర్టు కింద ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ పైప్‌లైన్ అడ్డుగా మారి చెత్త నిలిచిపోతుందని స్థానికులు పేర్కొంటున్నారు. ఇప్పటికే అధికారులను స్థానిక కార్పొరేటర్‌ని కలిసి కల్వర్టు కింద ఉన్న పైపు తొలగించి సమస్యలకు పరిష్కారం చూపాలని అనేక మార్లు విజ్ఞప్తి చేసినా ఫలితం లేకుండా పోయిందని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చెత్త వ్యర్థ పదార్థాల నుంచి దుర్గంధం వెదజల్లడంతో పాటు అపరిశుభ్ర వాతావరణం కారణంగా అనారోగ్యం పాలై హాస్పటల్లో చేరుతున్నామంటూ స్థానికంగా నివసించే ఆలపాటి శ్రీనివాసరావు మొరపెట్టుకుంటున్నారు. తనతో పాటు కుటుంబ సభ్యులు విష జ్వరాలు సోకి అనారోగ్యం పాలై ఇప్పటికి మూడుసార్లు హాస్పటల్లో చేరినట్లు వాపోయారు. దోమల కారణంగా విష జ్వరాలు ప్రబలుతున్నాయని, డ్రైనేజీ సమస్య పరిష్కరించమని మొరపెట్టుకున్నా పట్టించుకునే నాధుడు కరువయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇక బస్టాండ్‌లో బస్సుల కోసం వేచి చూసే ప్రయాణికులు డ్రైనేజీ నుంచి వస్తున్న దుర్గంధం భరించలేకపోతున్నామని వాపోతున్నారు. శానిటేషన్ సిబ్బంది నిర్లక్ష్యం వల్ల సమస్య జటిలమవుతుందని, కంటి తుడుపుగా వారానికి ఒకసారి మెయిన్ డ్రైయిన్ శుభ్రం చేసి చేతులు దులుపుకుంటున్నారని తెలిపారు. మిగతా రోజుల్లో కల్వర్టు కింద చెత్త వ్యర్థ పదార్థాలు నిలిచి వాటి నుంచి వచ్చే దుర్వాసన భరించలేక నానా అవస్థలు పడుతున్నామన్నారు. ఇక రోడ్ల పరిస్థితి మరీ అధ్వానంగా తయారైంది. ప్రధాన రహదారికి ఇరువైపులా పుట్పాతులు దెబ్బతిన్నాయి. కార్పొరేషన్ అధికారులు ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకోవటం మాని సమస్యకు పరిష్కారం చూపాలని స్థానికులు విజ్ఞప్తి చేశారు. శానిటేషన్, ఇంజనీరింగ్ విభాగం అధికారులు సమన్వయంగా పని చేసి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు. ఈ సమస్యపై 43వ డివిజన్ శానిటరీ ఇన్స్పెక్టర్ పిల్లా రమేష్ స్పందిస్తూ శానిటేషన్ వర్కర్స్ ఊర్మిళ నగర్ ప్రధాన మురుగు కాలవను నిరంతరం శుభ్రం చేస్తున్నారని, కల్వర్టు కింద పైప్ అడ్డు తగలి దాని గుండా వెళ్లే చెత్త వ్యర్థ పదార్థాలు నిలిచిపోతున్నాయని, గట్టు వెనక వున్న ఐదు డివిజన్ల మీదుగా వచ్చే మురుగునీరు ఊర్మిళ నగర్ మెయిన్ బ్రాంచ్ చేరుతుందని తెలిపారు. తమ డిపార్ట్మెంట్ తరపున ఉన్నతాధికారులకు ఇక్కడ సమస్యను తెలియజేశామని త్వరలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

డ్రైన్‌లో పేరుకుపోయిన చెత్త

22 నుండి స్టెల్లాలో ఇంటర్నేషనల్ చెస్ పోటీలు

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: ఈ నెల 22 నుండి ఆంధ్ర చెస్ అసోసియేషన్, ఎస్ ఆర్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ , మేరీస్ స్టెల్లా కాలేజ్ సంయుక్త ఆధ్వర్యంలో ఇంటర్నేషనల్ చెస్ రేటింగ్ టోర్నమెంట్ జరుగుతుంది అని స్టెల్లా కళాశాల ప్రిన్సిపాల్ సిస్టర్ ఇన్యాసమ్మ తెలిపారు. కళాశాలలో జరిగిన కార్యక్రమంలో పోటీలకు సంబంధించిన పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ టోర్నమెంట్లో అన్ని దేశాల నుండి క్రీడాకారులు పాల్గొంటారని తెలిపారు. ఈ టోర్నమెంట్లో విజయం సాధించిన వారికి ఎనిమిది లక్షల రూపాయల నగదు బహుమతి ఉంటుందన్నారు. అంతేకాకుండా ప్రతి ఏది గ్రూపులో మొదటి ఐదు స్థానాలు సాధించిన వారికి బహుమతులు ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో స్టెల్లా కాలేజ్ కోచ్ వి.రాజ్ కుమార్, ఆంధ్ర చెస్ అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీ మరియు ఎన్టీఆర్ చెస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అక్బర్ బాషా , ఆంధ్ర చెస్ అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ, జిల్లా చెస్ అసోసియేషన్ సెక్రెటరీ ఫణికుమార్, ఎకారన్ ఇంచార్జ్ ఎం. స్నిగ్ధ పాల్గొన్నారు.

మత్స్యకారులకు తుపాను సాయం అందించాలి : సిపిఎం

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలో ఇసుక రేవులు పుష్కర కాలనీలో మొంథా తుఫాన్ ప్రభావం వల్ల ఇబ్బందులు పడిన మత్స్యకార కుటుంబ సభ్యులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 50 కేజీల బియ్యం నిత్యవసర సరుకులు అయిన దుంపలు, కందిపప్పు నూనె లాంటి నిత్యావసర వస్తువులను బాధితులకు తక్షణమే ఇవ్వాలని సిపిఎం కొండపల్లి పట్టణ కార్యదర్శి ఎం మహేష్ డిమాండ్ చేశారు. తుఫాన్ బాధితుల కుటుంబాలను సిపిఎం కొండపల్లి పట్టణ కమిటీ సభ్యులు ఎ విఠల్‌రావు, రామసీతతో కలిసి మహేష్ గురువారం పరామర్శించారు. మత్స్యకార సొసైటీలో ఉన్న 619 కుటుంబాలకి వరద బాధితుల 50 కేజీల బియ్యం నిత్యావసర సరుకులు అయిన దుంపలు కందిపప్పు నూనె అంద జేశారని, సొసైటీలో లేని వరద బాధితులకు కూడా రెవెన్యూ అధికారులు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకొని సాయం అందించాలని బాధితులు తమ ఆవేదనని వ్యక్తం చేశారు.

పంటలను పరిశీలించిన తాతయ్య

ప్రజాశక్తి-నందిగామ: ఏటిపట్టు గ్రామాలలో మ్నొంథా తుపాను వల్ల ఇటీవల దెబ్బ తిన్న పంటలను గురువారం జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య పరిశీలించారు.కొణతమాత్మకూరు, దాములూరు, సోమవరం తదితర గ్రామాలలో వర్షాలకు సర్వ నాశనమైన పత్తి, మిర్చి, మ్నొక్కజొన్న, మాగాణి, అపరాలు పంటలను ఎమ్మెల్యే పరిశీలించారు. పంట నష్టము అంచనా వేసి ప్రభుత్వం ఆదుకునేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కొణతమాత్మకూరు సొసైటీ అధ్యక్షుడు చెరుకూరి సాంబశివరావు, టిడిపి నాయకులు తోట నాగ మల్లేశ్వర రావు, శ్యామ్ ప్రసాద్, జంగాల శ్రీనివాసరావు, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

అంతర్ పాఠశాలల క్రీడా మహోత్సవం ప్రారంభం

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: సిద్ధార్థ అకాడమీ స్వర్ణోత్సవ వేడుకల భాగంగా మొగలరాజపురంలోని వీరమాచనేని సిద్ధార్థ పాఠశాల ఆధ్వర్యంలో అంతర్ పాఠశాలల క్రీడా మహోత్సవం గురువారం ఉత్సాహభరితంగా ప్రారంభమైంది. పాఠశాల కన్వీనర్ సూరెడ్డి విష్ణు, ప్రిన్సిపాల్ సీతారామయ్య, ఉప ప్రిన్సిపాల్ రోజ్ మేరీ, ప్రధానోపాధ్యాయురాలు జయలక్ష్మి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు విద్యార్థుల్లో జట్టు భావం, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు వికసించడానికి దోహదపడతాయని పేర్కొన్నారు. మొదటి రోజు జరిగిన క్రికెట్ పోటీల్లో నలంద విద్యానికేతన్ (గంగూరు) ఆరు వికెట్ల తేడాతో చిట్టూరి హైస్కూల్‌పై విజయం సాధించగా, ఆతిథ్య విపి సిద్ధార్థ పాఠశాల గన్నవరం సెయింట్ జాన్స్ పాఠశాలపై ఇరవై ఏడు పరుగుల తేడాతో గెలుపొందింది. డాక్టర్ కెఎల్వీ పబ్లిక్ స్కూల్ (గుంటూరు) 20 పరుగుల తేడాతో నలంద విద్యానికేతన్ విజయవాడపై విజయం సాధించింది.

వేణుగోపాలుని మాస కల్యాణం

ప్రజాశక్తి-గంపలగూడెం

జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన నెమలి శ్రీ వేణుగోపాల స్వామి దేవస్థానంలో పౌర్ణమి పురస్కరించుకొని బుధవారం మాస కళ్యాణం ఘనంగా నిర్వహించినట్లు ఆలయ సహాయ కమిషనర్ నేల సంధ్య తెలిపారు. ఈ కళ్యాణంలో తొమ్మిది మంది దంపతులు పాల్గొన్నారని చెప్పారు.

కరాటేలో చైతన్య విద్యార్థి ప్రతిభ

ప్రజాశక్తి-వత్సవాయి: జాతీయస్థాయి కరాటే పోటీల్లో చైతన్య టెక్నో స్కూల్ విద్యార్థి సున్నిరియాల డేవిడ్ రాజ్ బంగారు పథకాన్ని సాధించారు. విజయవాడలో జరిగిన తొమ్మిదవ జాతీయ జాతీయ కరాటే పోటీల్లో తమ పాఠశాలకు చెందిన విద్యార్థి డేవిడ్ రాజ్ ఉత్తమ ప్రతిభ కనబరిచారు. పాఠశాల ప్రాంగణంలో ప్రిన్సిపల్ ఉపాధ్యాయులు ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో షేక్ మేర షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

కొండ ప్రాంతాల్లో గద్దె పర్యటన

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: కూటమి నాయకులు, కార్యకర్తలు ప్రజా సంక్షేమం కోసం పాటుపడుతూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటున్నారని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ పేర్కొన్నారు. గురువారం 7వ డివిజన్ పరిధిలోని చంద్ర రాజేశ్వరరావు నగర్ కొండ ప్రాంతంలో ఎమ్మెల్యే పర్యటించారు. స్థానికులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తుపాను వల్ల ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా సిఎం ఆదేశాలకు అనుగుణంగా అధికారులు పూర్తి స్థాయిలో ముందు జాగ్రత్త చర్యలు తీసుకున్నారని తెలిపారు. కొండ ప్రాంతాల్లోను, ప్రమాదకరమైన ప్రాంతాల్లోను నివాసం ఉంటున్న వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించారన్నారు. కొన్ని ప్రాంతాల్లో కొండ పైనుంచి మట్టి జారిపడి రోడ్లు, మెట్లు ధ్వంసం అయ్యాయని తెలిపారు. కొన్ని ప్రాంతాల్లో విద్యుత్ స్తంభాలు విరిగిపోవడంతో వెంటనే స్పందించి మరమ్మత్తులు చేయించామని చెప్పారు. ఈ ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ముమ్మనేని ప్రసాద్, పటమట సతీష్ చంద్ర, దోమకొండ అశోక్, గమోతు రాజా, దోమకొండ జ్యోతి, దోమకొండ రవి, పెనుకొండ శ్రీనివాస్, కోట శివలక్ష్మి, కర్రి రాజేష్, రేపాకుల శ్రీనివాస్, పెరవల శివ, వడ్లమూడి వంశి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే సౌమ్య

పెద్దాపురం పిఎసిఎస్ చైర్మన్‌గా రాజేందర్

ప్రజాశక్తి-వీరులపాడు: పెద్దాపురం వ్యవసాయ సహకార సంఘం త్రిసభ్య కమిటీ నూతన చైర్మన్గా గురువారం రాజేందర్ ప్రమాణ స్వీకారం చేశారు. నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పాల్గొని మాట్లాడుతూ రైతులకు వ్యవసాయ సహకార సంఘంలో రుణాలు పెద్ద ఎత్తున అందజేయాలని, రైతులకు అవసరమైన ఎరువులు విత్తనాలు అందజేసి ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జనరల్ మేనేజర్ నన్నపనేని రంగబాబు, జిల్లా అధికారి శ్రీనివాసరావు, పెద్దాపురం సహకార సంఘం సిఓ కోటేశ్వరరావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తోట రవికుమార్ పాల్గొన్నారు.

పరీక్షా కేంద్రాల పరిశీలన

ప్రజాశక్తి-మైలవరం: మండల పరిధిలోని ఎస్ఎస్‌సి పరీక్షా కేంద్రాలను విజయవాడ డివిజన్ ఉపవిద్యాశాఖ అధికారి యు.వి.సుబ్బారావు, జిల్లా ఏపీఓఎస్ఎస్ కోఆర్డినేటర్ ఎస్ రాంబాబు గురువారం పరిశీలించారు. ప్రతి పాఠశాలలో ఉన్న సదుపాయాలు, విద్యార్థుల కోసం అవసరమైన మౌలిక వసతులు, తాగునీటి సదుపాయం, విద్యుత్ సరఫరా, మరుగుదొడ్లు, సిట్టింగ్ ఏర్పాట్లు పరిశీలించారు. అనంతరం పరీక్షల నిర్వహణ సమయంలో ప్రత్యేక శ్రద్ధ వహించి విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు. పరీక్షలు ప్రశాంతంగా పారదర్శకంగా క్రమశిక్షణతో నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు ముందుగానే పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారి బాలు పాల్గొన్నారు.

దాన్యం కొనుగోలు కేంద్రం పరిశీలిస్తున్న జేసీ ఎం నవీన్

ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిశీలన

ప్రజాశక్తి-ఉయ్యూరు : మండల పరిధి గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్ గురువారం పరిశీలిచారు. కాటూరు, ముదునూరు బోళ్లపాడు గ్రామాల్లో రైతు సేవా కేంద్రాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాట్లను పరిశీలించి వ్యవసాయ శాఖ అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం స్థానిక రైతులతో మాట్లాడి అభిప్రాయలు, సమస్యలు తెలుసుకున్నారు. కొనుగోలు కేంద్రంలో వచ్చే తేమశాతం, రైస్ మిల్లుల వద్ద తేమశాతం తేడాగా ఉంటుందని, మిల్లుల వద్ద తేమశాతం ఎక్కువ ఉన్నట్టు చూపించి గత సంవత్సరం మిల్లర్లు రైతులను ఇబ్బందులకు గురిచేశారని కాటూరుకు చెందిన రైతు వేమూరు శ్రీనివాసరావు, ఇతర రైతులు జేసీ దష్టికి తీసు కువచ్చారు. అటు వంటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను జేసీ ఆదేశించారు. ఆర్డీవో హేలాషారోన్, తహసీల్దార్ సురేశ్ కుమార్, సివిల్ సప్లైస్ డీటీ ప్రధాన్, మండల వ్యవసాయ అధికారి నిస్సీగ్రేస్ పాల్గొన్నారు.

వందేమాతర ఉద్యమ అవగాహన ర్యాలీ

ప్రజాశక్తి-ఉయ్యూరు : మండలపరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీవో శేషగిరిరావు ఆధ్వర్యంలో గురువారం వందేమాతర ఉద్యమ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లా డుతూ వందేమాతరం 150 సంవత్సరాల ఉత్సవం సందర్భంగా ప్రతిగ్రామంలో శుక్రవారం ఉదయం సమావేశం ఏర్పాటుచేసి వందేమాతర ఉద్యమం గూర్చి తెలియజెప్పి అనంతరం వందేమాతర గీతాలాపన అందరు కలసి చేయాలన్నారు. డిప్యూటీ ఎంపీడీవో కోటేశ్వరరావు, ఏపీఎం అమరేశ్వరరావు, పం చాయతీ కార్యదర్శులు, స్వయం సహాయక సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఉంగుటూరు : వందేమాతరం 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఉంగుటూరు మండలంలోని అన్ని గ్రామాల్లో శుక్రవారం ప్రత్యేక వందేమాతరం సామూహిక గాన కార్యక్రమం నిర్వహించాలని ఎంపిడిఓ ఇ సత్య కుమార్ కోరారు. ఉదయం పది గంటలకు మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలలు, గ్రామ సముదాయ మైదానాలు, పరిశ్రమలు, కర్మాగారాలు, షాపింగ్ మాల్స్ అన్ని ప్రదేశాల్లో ఈ కార్యక్రమం నిర్వహించాలన్నారు.

గిరిజనులు ఆర్థికంగా పురోగతి సాధించాలి : డిఆర్ఓ

ప్రజాశక్తి-కలక్టరేట్ (కష్ణా) : గిరిజన బిడ్డలంతా చదువు కుని ఆర్థికంగా పురోగతి సాధించాలని జిల్లా రెవెన్యూ అధికారి కె. చంద్రశేఖరరావు సూచించారు. గిరిజన సంక్షేమ శాఖ కృష్ణాజిల్లా ఆధ్వర్యంలో స్థానిక ముస్తా ఖాన్ పేట దేవుని తోట వద్ద గల గిరిజన కాలనీలో ఆధార్ ఎన్రోల్మెంట్ ప్రత్యేక డ్రైవ్ గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక కేంద్రానికి వచ్చిన డిఆర్ఓ చంద్రశేఖర రావు మాట్లాడుతూ ఆర్థిక ప్రగతికి ఆధార్ నమోదు తప్పనిసరి అని అత్యంత వెనుకబడిన యానాదులకు ఆధార్ నమోదు కు గిరిజన సంక్షేమ శాఖ చేస్తున్న కషిని ప్రశంసించారు. ఆధార్ క్యాంపులు వినియోగించుకుని గిరిజనులు అంతా తప్పనిసరిగా ఆధార్ నమోదు కావాలని ఆధార్ నెంబర్ వచ్చిన తదుపరి సంక్షేమ కార్యక్రమాల అమలు చేపడతామని తెలిపారు. గిరిజన సంక్షేమ శాఖ జిల్లా అధికారి ముదిగొండ ఫణి ధూర్జటి మాట్లాడుతూ జిల్లాలో 9 మండలాల్లో ఆధార్ సేవలను అందజేస్తున్నామని జిల్లా వ్యాప్తంగా గిరిజనులందరూ ఆధార్ సేవలను వినియోగించుకోవాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి చంద్రశేఖర రావు స్థానిక యానాది విద్యార్థులకు క్యారం బోర్డ్, నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రతినిధులు కిరణ్, బొడ్డు నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

విజయాలకు వైకల్యం అవరోధం కాదు : డివైఇఓ

ప్రజాశక్తి- కలక్టరేట్ (కృష్ణా) : వైకల్యం అనేది మనిషి విజయాలకు అవరోధం కాదని తల్లిదండ్రులు వారి వెన్నంటే ఉండి వారికి నైతిక మద్దతు ఇస్తే వారి అన్నిట్లో ముందు ఉంటారని మచిలీపట్నం డివిజనల్ ఉప విద్యాశాఖాధికారి శేఖర్‌సింగ్ అన్నారు. ప్రత్యేక అవసరాలు గల బాలబాలికలకు గురువారం మచిలీపట్నం పాండురంగ మున్సిపల్ హైస్కూల్‌లో ఉచిత ఉపకరణాల వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డైట్ కళాశాల ప్రిన్సిపల్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ పిల్లల్లో ఉన్న వైకల్యాలను గుర్తించి వారికి ప్రభుత్వం అందించే చేయూతను అందించడం ద్వారా వారికి చేయూతనిచ్చిన వారం అవుతామన్నారు. సీఎంఓ రమేష్ మాట్లాడుతూ పిల్లల వైకల్యాన్ని లోపంగా భావించరాదని, వారిని అందరితో కలిసే విధంగా తల్లిదండ్రులు ఉపాధ్యాయులు అందరూ ముందుకు రావాలన్నారు. పెడన ఎంఈఓ 1 సలోమి, కోఆర్డినేటర్ కళ్ళేపల్లి ఏడుకొండలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న శేఖర్‌సింగ్

పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి-కంకిపాడు : కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో రోడ్లు డ్రైనేజీ నిర్మాణాలు పనులు చేస్తున్నామని ఎమ్మెల్యే బోడే ప్రసాద్ తెలిపారు. తాడిగడప మున్సిపాలిటీ పరిధిలో లిమ్రా కాలనీ, శ్రీరాములు వీధి ఏరియాలో 65 లక్షల రూపాయల రోడ్లు, డ్రైనేజీ నిర్మాణాల అభివద్ధి పనులకు శంకుస్థాపన చేసిన బోడే ప్రసాద్ చేశారు. అనంతరం మాట్లాడుతూ ప్రధాన డ్రైనేజీ నిర్మాణం అనంతరం లిమ్రా కాలనీలో మిగిలి ఉన్న రోడ్లు డ్రెయిన్లు కూడా పూర్తి చేస్తామన్నారు. అలాగే కంకిపాడు మండలం కొలవెన్ను గ్రామంలో కూడా డ్రైనేజీ పనులకు బోడె ప్రసాద్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు

శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని దర్శించుకున్న జడ్జి

ప్రజాశక్తి-మోపిదేవి : మోపిదేవిలో ప్రముఖ పుణ్య క్షేత్రంగా విరాజిల్లుతున్న శ్రీవల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని పాట్నా హైకోర్టు జడ్జి అభిషేక్‌రెడ్డి కుటుంబ సమేతంగా దర్శించు కున్నారు. దేవస్థానానికి విచ్చేసిన అభిషేక్ రెడ్డి ఆలయ సూపర్డెంట్ అచ్యుత మధుసూదనరావు ఆలయ మర్యాదలతో ఘనంగా సత్కరించి, స్వామి వారి చిత్రపటాన్ని, ప్రసాదాలను అందజేశారు.

రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి-బంటుమిల్లి : కృత్తివెన్ను మండలం చిన్న పాండ్రక గ్రామం రైస్ మిల్లు నుండి రామాపురం వరకు నాలుగు రోడ్లు కూడలి నుండి ఇంతేరు వెల్లు రోడ్డు వరకు నిర్మించే రోడ్డుకు పెడన ఎంఎల్ఎ కాగిత కృష్ణప్రసాద్ గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఒకటి నుంచి సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం : కమిషనర్

ప్రజాశక్తి - గుడివాడ : గుడివాడ పురపాలక సంఘంలో డిసెంబర్ 1వ తేదీ నుండి సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను పూర్తిగా నిషేధిస్తున్నట్లు మున్సిపల్ కమీషనర్ ఎస్ మనోహర్ పేర్కొన్నారు. గురువారం గుడివాడ మున్సిపల్ కార్యాలయ సమావేశపు మందిరంలో సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ ప్రతిఒక్కరూ సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడకం నిలిపివేయాలని, నిబంధనలు ఉల్లంఘించిన వారికి భారీగా జరిమానాలు విధిస్తామన్నారు. పురపాలక సంఘం నందు అన్ని వార్డులలో యాంటీ లార్వాల్ స్ప్రేయింగ్, ఆయిల్ బాల్స్ వేస్తామన్నారు. గుడివాడలో ట్రేడ్ లైసెన్స్ షాపులను గుర్తించి చాలా వరకు ట్రేడ్ లైసెన్స్ ఇచ్చామని, ఇంకా లైసెన్స్ తీసుకోని వారు ఉండి ఉంటే వారికి కూడా ట్రేడ్ లైసెన్స్ వెంటనే ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాసరావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మున్సిపల్ కమిషనర్ మనోహర్

జానకి రామయ్య మృతికి సంతాపం

ప్రజాశక్తి - మొవ్వ : విజయ డెయిరీ మాజీ చైర్మన్, మొవ్వకు చెందిన మండవ జానకి రామయ్య మృతి పట్ల సిపిఎం మొవ్వ కమిటీ సంతాపాన్ని ప్రకటించింది. వారి కుటుంబ సభ్యులకు సానుభూతి వ్యక్తం చేస్తున్నామని సిపిఎం మొవ్వ మండల కార్యదర్శి శీలం నారాయణరావు తెలిపారు. జానకి రామయ్య జిల్లాలో పాడి పరిశ్రమను అభివృద్ధి చేయటంలో విజయ డైయిరీకి దీర్ఘకాలం చైర్మన్‌గా వ్యవహరించి అభివద్ధి పథంలో నడిపించారన్నారు. అలాగే మొవ్వ గ్రామంలో జూనియర్, డిగ్రీ కాలేజీలను ప్రభుత్వ ఆధ్వ ర్యంలో నిర్మించడంలో ఆయన పాత్ర వెలలేనిదన్నారు.

ఆసియా మాస్టర్స్ అథ్లెటిక్స్ పోటీలకు అరుణ

ప్రజాశక్తి-గూడూరు : చెన్నైలో జరుగుతున్న 23వ ఆసియా మాస్టర్స్ అథ్లెటిక్ ఛాంపియన్షిప్ పోటీల్లో గూడూరు హైస్కూల్ పీడీ మత్తి అరుణకు చోటుదక్కింది. 100 మీటర్ల పరుగు విభాగంలో భారతదేశం తరపున పాల్గొనే క్రీడాకారుల బృందంలో ఆమె ఎంపికైంది. ఇప్పటికే జాతీయస్థాయి మాస్టర్స్ అథ్లెటిక్స్ పోటీలలో అరుణ తన సత్తా చాటుతున్నారు. ఈ నేపథ్యంలో చెన్నైలో జరుగుతున్న ఏషియా మాస్టర్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ పోటీలకు ఆమె ఎంపిక అవడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

పిజిఎల్ఎల్ఎం, ఎంటెక్ 2వ సెమిస్టర్ ఫలితాలు విడుదల

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ : కృష్ణా విశ్వవిద్యాలయ పరిధిలో అనుబంధ కళాశాలలకు సంబందించి పీజీ ఎల్ ఎల్ ఎం -4 సెమిస్టర్, ఎం టెక్ -2 సెమిస్టర్ ఫలితాలను గురువారం విడుదల చేసినట్లు పరీక్షల నియంత్రణాధికారి డా.పి. వీర బ్రహ్మచారి తెలిపారు. పీజీ ఎల్ ఎల్ ఎం -4 సెమిస్టర్‌లో వంధశాతం ఉత్తీర్ణతా శాతంతో, ఎం టెక్ -2 సెమిస్టర్ వందశాతం ఉత్తీర్ణులయ్యారన్నారు. పునఃమూ ల్యాంకనం కొరకు దరఖాస్తు చేసుకొనేవారు నవంబర్ 11 2025 వరకు వెబ్సైట్‌లో సూచించిన రుసుమును చెల్లించి దరఖాస్తు చేసుకొనవచ్చున్నారు. పునః మూల్యాంకన పూర్తి వివరాలను వెబ్సైట్ లో www.kru.ac.in పొందుపరచినట్లు తెలిపారు.

'కొమ్మారెడ్డి'లో చిన్నారుల వంద రోజుల పండుగ

ప్రజాశక్తి-బంటుమిల్లి : బంటుమిల్లి మండలంలోని కొమ్మారెడ్డి స్కూల్ లో ప్రి ప్రైమరీ చిన్నారులు స్కూల్ లో తమ మొదటి వంద రోజులు విద్యాభ్యాసం పూర్తి చేసిన సందర్భంగా ఆనందోత్సాహాలతో 100 రోజుల పండుగను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్‌కెజి, యూకెజి విద్యార్థులు వివిధ చిత్రాలు గీసి అలరించారు. కొందరు విద్యార్థులు ఈ 100 రోజులలో స్కూల్‌లో నిర్వహించిన వివిధ కార్యక్రమాల ఫోటోలను థర్మాకోల్ పై అమర్చిన తీరు అందరిని ఆకట్టుకుంది. స్కూల్‌లో విద్యార్థుల సర్వతోముఖాభివద్ధి కోసం అవలంభించే పద్ధతులు, అమలు చేసే వివిధ విధానాల గూర్చి తయారుచేసిన చార్ట్ అందరిని ఆకట్టుకుంది. ఈ సందర్భంగా స్కూల్ డైరెక్టర్ కొమ్మారెడ్డి కిషోర్ మాట్లాడుతూ చిన్నారులలో ఆహ్లాదాన్ని కలిగించి, ఉత్సాహప రచడానికి ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. స్కూల్ సెక్రెటరీ, కరెస్పాండెంట్ కె. యస్. వి. జి. శోభ, యంగ్ డైరెక్టర్ కొమ్మారెడ్డి చైతన్య, వైస్ ప్రిన్సిపాల్ కొమ్మారెడ్డి హరణి , స్కూల్ హెచ్‌ఎం ఎన్.శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఫణికుమార్‌కు సన్మానం

ప్రజాశక్తి-మచిలీపట్నంఅర్బన్ : న్యాయవాదుల గుమస్తాగా, మచిలీపట్నం 45వ డివిజన్ తెలుగుదేశం ఇన్చార్జి పివీ ఫణికుమార్ ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా ఎన్నికైన సందర్భంలో పలువురు అభినందించారు. మచిలీపట్నం బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు లంకిశెట్టి బాలాజీ, విశ్రాంత సబ్ ఇన్స్పెక్టర్ గాంధీ గురువారం ఫణి కుమార్‌ను సత్కరించి పుస్తకాన్ని బహుకరించారు.

ఫణి కుమార్‌ను అభినందిస్తున్న దృశ్యం

ప్రత్యేక సమగ్ర సవరణకు సిద్ధం కండి

● ఓటర్ల జాబితా ఎస్ఐఆర్‌పై అవగాహన ఉండాలి ● కలెక్టర్ డా.లక్ష్మీశ

ప్రజాశక్తి-విజయవాడ

ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (స్పెషల్ సమ్మరీ రివిజన్-ఎస్ఐఆర్) ప్రక్రియపై పూర్తిస్థాయి అవగాహన పెంపొందించుకొని సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అధికారులకు సూచించారు.గురువారం రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ (సీఈవో) వివేక్ యాదవ్.. వెలగపూడి సచివాలయం నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రజా ప్రాతినిధ్య చట్టం, 1950లోని కీలక సెక్షన్లు, ఓటర్ల జాబితా సమగ్ర సవరణ ప్రాధాన్యత, గత ఎస్ఐఆర్ (2002), సమగ్ర సవరణ ప్రక్రియలో భాగస్వామ్య పక్షాలు, బూత్ లెవెల్ అధికారి (బీఎల్‌వో), బూత్ లెవెల్ ఏజెంట్ (బీఎల్ఏ), ఈఆర్‌వోలు, ఏఈఆర్‌వోలు తదితరుల పాత్ర, ఎన్యూమరేషన్ ఫారాలు (ఈఎఫ్), ఇంటింటి సందర్శన, పరిశీలన తదితర అంశాలతో పాటు రాజకీయ పార్టీల భాగస్వామ్యం గురించి సీఈవో వివేక్ యాదవ్ వివరించారు. వీసీ అనంతరం కలెక్టర్ లక్ష్మీశ కలెక్టరేట్ ఎన్నికల విభాగం అధికారులతో మాట్లాడుతూ సన్నద్ధతలో భాగంగా ఎస్ఐఆర్ ప్రక్రియలోని ముఖ్య దశలపై పూర్తిస్థాయి అవగాహన పెంపొందించుకోవాలన్నారు. ఈ అవగాహన ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం విజయవంతానికి దోహదం చేస్తుందని పేర్కొన్నారు. వివిధ ఫారాల పరిష్కారం, ఎపిక్ కార్డుల జారీ తదితరాలపైనా కలెక్టర్ లక్ష్మీశ అధికారులతో సమీక్షించారు.సమావేశంలో డీఆర్‌వో ఎం.లక్ష్మీనరసింహం, కలెక్టరేట్ ఎన్నికల సెల్ సూపరింటెండెంట్ పి.సలీమ్, డిప్యూటీ తహసీల్దార్ ఎ.గోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ లక్ష్మీశ

పది కుటుంబాలకు సాయం

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: పేదల ఆర్థిక స్థితిని మెరుగుపర్చడమే పి4 కార్యక్రమ ప్రధాన లక్ష్యమని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ పేర్కొన్నారు. పి4 కార్యక్రమంలో భాగంగా మైలవరం జ్యుయలరీ షాప్స్ ఆధ్వర్యంలో మేడసాని కిషోర్ సౌజన్యంతో కొండపల్లిలో 10 కుటుంబాలకు రూ.80 వేల విలువైన సామాగ్రి, నగదును ఎమ్మెల్యే వసంత కష్ణప్రసాద్ గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పేదల సాధికారత కోసం చేపడుతున్న ఈ కార్యక్రమంలో ఉన్నత కుటుంబాల వారంతా భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ) పాల్గొన్నారు.

ఆచార్య ఎన్‌జి రంగా జయంతి

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘం ఆధ్వర్యాన ప్రముఖ పార్లమెంటేరియన్, రైతు బాంధవుడు ఆచార్య ఎన్.జి.రంగా 125వ జయంతి సభ 7వ తేదీ శుక్రవారం సర్వోత్తమ భవనంలో నిర్వహిస్తున్నట్లు గ్రంథాలయ సంఘ ప్రధాన కార్యదర్శి డాక్టర్ రావి శారద ఒక ప్రకటనలో తెలిపారు. అవనిగడ్డ శాసన సభ్యులు మండలి బుద్ధప్రసాద్ పాల్గొంటారని, ఈ సందర్భంగా ప్రచురిస్తున్న గ్రంథాలయ సర్వస్వం ప్రత్యేక సంచికను శ్రీకాకుళం జిల్లా పలాస శాసనసభ్యురాలు గౌతు శిరీష ఆవిష్కరిస్తారని, మాజీ లోకసభ సభ్యులు వడ్డే శోభనాద్రీశ్వరరావు, మాజీ పార్లమెంటు సభ్యులు డాక్టర్ యలమంచిలి శివాజీ, మాజీ శాసన సభ్యులు గౌతు శ్యామసుందర శివాజీ తదితరులు పాల్గొంటారని తెలిపారు.

సైబర్ నేరాల అప్రమత్తతపై అవగాహన

ప్రజాశక్తి-తిరువూరు: తిరువూరు నాగార్జున ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఎస్ఐ సత్యనారాయణ ఆన్‌లైన్ భద్రత, సైబర్ నేరాలపై గురువారం అవగాహన కల్పించారు. మహిళలపై నేరాలు, పోక్సో చట్టం వంటి అంశాలపై విద్యార్థులకు వివరించారు. డిజిటల్ ప్రపంచంలో భద్రతకు సంబంధించి విద్యార్థులకు అవగాహన పెంచడం, సైబర్ నేరాలపై బాధ్యతగా ఉంటూ ఎలా డిజిటల్ ప్రపంచంలో రక్షణ పొందాలో అనే దానిపై సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కె.నరసింహారావు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

శామ్‌సంగ్ వాలెట్ నూతన ఆవిష్కరణలు

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: అతిపెద్ద కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ శాంసంగ్, 'శాంసంగ్ వాలెట్‌లో కీలకమైన ఆవిష్కరణలను ప్రకటించిందని సంస్థ ప్రతినిధి ఇ.ఈశ్వర్ తెలిపారు. నగరంలోని శాంసంగ్ సీనియర్ డైరెక్టర్ మధుర్ చతుర్వేది తెలిపారు. నగరంలోని శాంసంగ్ స్టోర్ నందు ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను తెలిపారు. ఇది గెలాక్సీ వినియోగదారులు తమ డిజిటల్ కీలు, చెల్లింపు పద్ధతులు (పేమెంట్ మెథడ్స్), గుర్తింపు కార్డులు (ఐడెంటిఫికేషన్ కార్డ్స్), మరిన్నింటిని ఒకే సురక్షితమైన అప్లికేషన్‌లో నిర్వహించుకోవడానికి అనుమతించే ఒక బహుముఖ (వర్సటైల్) ప్లాట్‌ఫామ్ అని తెలిపారు. శాంసంగ్ వాలెట్ మీ డిజిటల్ జీవితానికి సార్వత్రిక (యూనివర్సల్), సురక్షితమైన ముఖద్వారంగా (గేట్‌వే) మారాలనే తన లక్ష్యాన్ని వేగవంతం చేస్తోందని శాంసంగ్ ఇండియా, సర్వీసెస్, యాప్స్ బిజినెస్ సీనియర్ డైరెక్టర్ మధుర్ చతుర్వేది పేర్కొన్నారు.

పెద్దవరం సొసైటీ అధ్యక్షునిగా హనుమంతరావు

ప్రజాశక్తి-నందిగామ: పెద్దవరం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (పిఎసిఎస్) చైర్మన్‌గా జమ్మలమూడి హనుమంతరావు అలియాస్ విష్ణు ఎన్నికైనారు. గురువారం నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్యను కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య టిడిపి నాయకులు సమక్షంలో హనుమంతరావును శాలువాతో సత్కరించి, హనుమంతరావుకు శుభాకాంక్షలు తెలిపారు. రైతుల సంక్షేమానికి కృషి చేయాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఇంటూరి సీతయ్య, వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు.

అక్షరమే ఆయుధంగా సింగంపల్లి పోరాటం

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: సమ సమాజ నిర్మాణమే ధ్యేయంగా అక్షర మే ఆయుధం గా సాహితీ పోరాటం చేస్తున్న సింగంపల్లి అశోక్ కుమార్ అభినందనీయుడని అభ్యుదయ రచయితల సంఘం జాతీయ అధ్యక్షులు పెనుగొండ లక్ష్మీనారాయణ అన్నారు. గురువారం ఆలోచన సంస్థ ఆధ్వర్యంలో గవర్నర్‌పేటలోని విజయవాడ బుక్ ఫెస్టివల్ సొసైటి హాల్ లో ప్రముఖ కవి, శ్రీశ్రీ సాహిత్య నిధి కన్వీనర్ సింగంపల్లి అశోక్ కుమార్ సాహితీ సేవలకు గుర్తింపుగా పలువురి అభిప్రాయంలతో కూడిన 'అశోక చక్రం' పుస్తకావిష్కరణ జరిగింది. లక్ష్మీ నారాయణ మాట్లాడుతూ ప్రజలను అభ్యుదయ మార్గంలో పయనింపచేసే రచనలు రావాలన్నారు. పుస్తక ఆవిష్కరణ చేసిన ప్రముఖ వైద్యురాలు జ్వలిత ప్రసంగిస్తూ అశోక్ కుమార్ రచనలు సమాజం లోని అజ్ఞాన అంధకారాల్ని తొలగిస్తాయని అన్నారు. విప్లవ రచయితల సంఘం అధ్యక్షులు అరసవిల్లి కృష్ణ మాట్లాడుతూ అణచివేతకు గురవుతున్న ప్రజల పక్షాన కవులు పోరాటం చేయాలన్నారు. జనసాహితి అధ్యక్షులు దివికుమార్ ప్రసంగిస్తూ తెలుగు భాష అభ్యున్నతికి అశోక్ కుమార్ రచనలు తోడ్పడుతున్నాయి అన్నారు. సాహితీ స్రవంతి బాధ్యులు సత్యాజీ మాట్లాడుతూ అశోక్ కుమార్ మినీకవితలు డైనమైట్లలా ప్రభావితం చూపుతాయన్నారు. సభకు అధ్యక్షత వహించిన ప్రజాసాహితి సంపాదకులు కొత్తపల్లి రవిబాబు ప్రసంగిస్తూ ఊహల్లో విహల్లోవిహరింపచేసే ప్రజలు తిరస్కరించాలన్నారు. తొలుత చిరంజీవి ఆకాంక్ష అశోక్ కుమార్ కవితల్ని అభినయ పూర్వకంగా వినిపించారు. సభలో సింగంపల్లి కుమారి, కందికొండ రవికిరణ్, బి ఆంజనేయ రాజు, గోళ్ళ నారాయణరావు, గుమ్మా సాంబశివ రావు, శ్రీశ్రీ విశ్వేశ్వరరావు, కోగిలి రాజశేఖర్, సామినేని శైలజ, కెల్లా జయశ్రీ తమ ప్రసంగాల్లో అశోక్ కుమార్ సాహితీ సేవలను ప్రశంసించారు.

ఎసిపికి ఆహ్వానం

ప్రజాశక్తి-విజయవాడ సిటీ: చిట్టినగర్‌లోని శ్రీ నగరాల కొత్త మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో కార్తీక మాసోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. గురువారం ఎన్టీఆర్ జిల్లా టాస్క్ ఫోర్స్ ఏసిపి కె.లలితకుమారిని నగరాల దేవస్థానం సెక్రటరీ మరుపిళ్ల హనుమంతరావు, కోశాధికారి పిళ్ళ శ్రీనివాసరావు కలిసి మెమెంటోను అందజేశారు. దేవస్థానంలో కార్తీకమాసం సందర్భంగా జరుగుతున్న నిత్య పూజల్లో పాల్గొనాలని ఎసిపిని కోరారు.

సర్పంచులకు నిధులు అప్పగించాలి

ప్రజాశక్తి-తిరువూరు: రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల్లో అభివృద్ధి పనులకు మంజూరు చేసే పల్లెపండుగ నిధులను సర్పంచులకే అప్పగించాలని తిరువూరు నియోజకవర్గ సర్పంచుల సంఘం విజ్ఞప్తి చేసింది. గతేడాది మంజూరైన పనులను అధికార పార్టీ నాయకులే చేయడం వల్ల గ్రామాల్లో పలు సమస్యలు ఎదురయ్యాయని, ప్రజలు సర్పంచులనే ఈ పనుల గురించి నిలదీస్తున్నారని నాయకులు కలెక్టరుకు, ఎమ్మెల్యే శ్రీనివాసరావుకు వినతిపత్రాలు పంపారు. స్థానిక సమస్యలపై సర్పంచులకు అవగాహన ఉన్నందున పనులను వారికి అప్పగిస్తే సక్రమంగా చేసే అవకాశం ఉంటుందని కోరారు.

మెగా రక్తదాన శిబిరం

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: శ్రీ చైతన్య విద్యా సంస్థల చైర్ పర్సన్ ఝాన్సీ లక్ష్మీ బాయి జన్మదినోత్సవం సందర్భంగా నగరంలోని శ్రీ చైతన్య విద్యా సంస్థల ప్రాంగణం నందు గురువారం మెగా రక్త దాన శిబిరం జరిగింది. నగరంలోని ఇంద్రా, గాయత్రి క్యాంపస్ నందు గల శ్రీ చైతన్య జూనియర్ కళాశాల నందు శ్రీ చైతన్య ఎడ్యుకేషనల్ ట్రస్టు, న్యూ సిటీ బ్లడ్ బ్యాంక్ సహకారంతో రక్త దాన శిబిరం జరిగింది. ఈ శిబిరాన్ని శ్రీ చైతన్య విద్యా సంస్థల డైరెక్టర్ తిపిర్నేని నాగేంద్ర కుమార్, ఎగ్జిక్యూటివ్ ఏ జి ఎం మద్దినేని మురళీ కష్ణ, ప్రారంభించారు. ఈ శిబిరంలో మొత్తం 1273 మంది రక్తదానం చేశారని కళాశాల నిర్వాహకులు తెలిపారు.

మమ్దాని విజయం పట్ల హర్షం

ప్రజాశక్తి-విస్సన్నపేట: అమెరికాలో న్యూయార్క్ పట్టణ మేయర్ ఎన్నికల్లో విజయం సాధించిన మమ్దానికి, న్యూయార్క్ ప్రజలకు అభినందనలు తెలియజేస్తూ విస్సన్నపేట స్థానిక బస్టాండ్ సెంటర్లో సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో గురువారం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి నాగరాజు మాట్లాడుతూ ప్రపంచంలో పెట్టుబడిదారీ వర్గంకు కొమ్ము కాస్తూ ప్రపంచంలో ఉన్న ప్రజలపై సుంకాలు విధిస్తూ ప్రజల సొమ్మును స్వాహా చేస్తున్న అమెరికా పెట్టుబడిదారులు ఎక్కువగా నివసించే న్యూయార్క్‌లో కమ్యూనిస్టు భావజాలం కలిగిన మామ్దాని గెలవడం ప్రపంచంలో వస్తున్న మార్పుకు ఇది నిదర్శనమని అమెరికా అధ్యక్షుడు ట్రంపు ఎన్ని విధాలుగా ఓడించడానికి ప్రయత్నం చేసినా అక్కడ న్యూయార్క్ ప్రజలు యువత మరియు ప్రజలు తను చెప్పిన మాటలు ప్రజలకు నమ్మి ఓటు వేశారని పెట్టుబడిదారుల దగ్గర ఉన్న సొమ్మును వారి కట్టవలసిన పన్నును కట్టించి ప్రజలకు ఉపయోగిస్తానని ప్రజలకు దగ్గరగా ఉంటూ అనేక సేవా కార్యక్రమాలు చేపడతామని చెప్పడం గెలుపుకు కారణమని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ ఆకుల శ్రీనివాసరావు, మేకల జ్ఞానరత్నం, రాము, శీను, రవితేజ తదితరులు పాల్గొన్నారు.

విజయవాడలో...

విజయవాడ సిటీ : అమెరికా న్యూయార్క్ నగర మేయర్‌గా సోషలిస్టు రిపబ్లిక్ అభ్యర్థి జోహ్రాన్ మమ్దానీ గెలుపు సామ్రాజ్యవాద దోపిడీ శక్తులకు చంప పెట్టు అని సిపిఎం పశ్చిమ నగర కార్యదర్శి బోయి సత్యబాబు అన్నారు. గురువారం 50వ డివిజన్ మహంతిపురం ఖాదర్ సెంటర్లో న్యూయార్క్ ప్రజలకు, జేఎన్‌యు విద్యార్థులకు జేజేలు కార్యక్రమం నిర్వహించారు. ప్రజల సమస్యలను పరిష్కరించలేని సామ్రాజ్యవాద కార్పొరేట్ దోపిడీ విధానాలకు వ్యతిరేకంగా అమెరికా ప్రజలే తిరుగుబాటు చేస్తున్నారన్నారు. వలసవాదాన్ని, మతోన్మాదాన్ని, జాతీయవాదాన్ని ట్రంప్ ఎంత రెచ్చగొట్టిన ఆ ప్రాంత ప్రజలు వారి జీవన పరిస్థితుల విషయమై స్పష్టమైన తీర్పునిచ్చి సోషలిజానికి మద్దతు పలికారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నగర కార్యదర్శి వర్గ సభ్యులు పైడయ్య, సిపిఎం నగర కార్యదర్శి వర్గ సభ్యులు జి ఆదిలక్ష్మి, కే సూరిబాబు, సిపిఐ నాయకులు ఎం దుర్గారావు, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

విస్సన్నపేటలో...

నారాయణ స్కూల్‌లో స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్

ప్రజాశక్తి-అవనిగడ్డ: అవనిగడ్డ నారాయణ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో ఒకటవ తరగతి, రెండవ తరగతి విద్యార్థులకు స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్ కార్యక్రమం నిర్వహించారు. నైపుణ్యం, వికాసం, కమ్యూనికేషన్ స్కిల్స్ ప్రజెంటేషన్ స్కిల్స్ నాయకత్వ లక్షణాలు పెంపొందిం చడం ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశం అని నిర్వాహకులు తెలిపారు. విద్యార్థులు తమ విద్యార్థులు తమ పాఠ్యాంశాలను చార్ట్ వర్క్, ప్రాజెక్ట్ వర్క్ రూపంలో చూపిస్తూ తల్లిదండ్రులు అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు. పాఠశాల ప్రిన్సిపాల్ చందన బాబు రావు, క్లస్టర్ ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, ఈ -ఛాన్స్ కోఆర్డి నేటర్ లియోనీ, ఈఛాన్స్ వైస్ ప్రిన్సిపాల్ నాగలక్ష్మి పాల్గొన్నారు.

సింహాద్రి వల్లే ఎదురుమొండి బ్రిడ్జికి ఆటంకం : బుద్ధప్రసాద్

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు చర్యల వల్లే ఎదురుమొండి బ్రిడ్జికి ఆనాడు ఆటంకం కలిగిందని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ మండిపడ్డారు. గురువారం అవనిగడ్డ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో జనసేన పార్టీ నియోజకవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా బుద్ధ ప్రసాద్ మాట్లాడుతూ ఏటి మొగ్గ, ఎదురు మొండి బ్రిడ్జికి టిడిపి ప్రభుత్వంలో తాను ఆసియా బ్యాంకు నిధులు తెస్తే జగన్ అనుకూల అధికారి కొర్రి పెట్టారని తెలిపారు. నాగాయలంక పర్యటనకు, మత్స్యకారులకు సహాయ కార్యక్రమానికి నాబార్డ్ చైర్మన్, ఎంపీ వస్తే సింహాద్రి రమేష్ చేసిన దుశ్చర్యతో మళ్లీ ఆటంకం కలిగిందన్నారు. మరోవైపు వారి అధినేత జగన్ నాబార్డు నిధులు రూ 109 కోట్లను పథకాలకు మళ్ళించడంతో తదుపరి ఎంపి బాలశౌరి ఎన్ని ప్రయత్నాలు చేసిన కాంట్రాక్టర్లు ముందుకు రాలేదన్నారు. ఈ సమావేశంలో నియోజకవర్గ యువ నాయకులు మండలి వెంకట్రాం, పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మత్తి వెంకటేశ్వరరావు, ఉమ్మడి జిల్లాల అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాల్, ఏఎంసీ చైర్మన్ తోట కనకదుర్గ జనసేన మండల పార్టీ అధ్యక్షులు గుడివాక శేషుబాబు పాల్గొన్నారు.

నేడు భారత హాకీ శతాబ్ది వేడుకలు

ప్రజాశక్తి-గూడూరు : భారత హాకీ శతాబ్ది వేడుకలను పురస్కరించుకొని హాకీ కృష్ణా ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం 9 గంటలకు గూడూరు జెడ్‌పీ హై స్కూల్ గ్రౌండ్స్‌లో వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు కష్ణాజిల్లా హాకీ అధ్యక్ష,కార్యదర్శులు సన్నిధి నాగ సాయి శ్రీనివాస్, శ్రవణం హరికష్ణ తెలిపారు. జిల్లా కలెక్టర్ డి.కే. బాలాజీ ముఖ్య అతిథిగా, జిల్లా రెవెన్యూ అధికారి కె. చంద్రశేఖర్ రావు ప్రత్యేక అతిథిగా హాజరుకానున్నారని తెలిపారు. హాకీ కష్ణ అసోసియేషన్ సభ్యులు, హాకీ అభిమానులు, హాకీ ప్రేమికులు, క్రీడాభిమానులు అందరూ పాల్గొని వేడుకలను విజయవంతం చేయాలన్నారు.

వికలాంగుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : నారాయణస్వామి

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : రాష్ట్రంలో వికలాంగుల సంక్షేమానికి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల శాఖ రాష్ట్ర చైర్మన్ గడుపుటి నారాయణస్వామి తెలిపారు. నారాయణ స్వామి గురువారం కృష్ణా జిల్లా విభిన్న ప్రతిభావంతులు, వయో వృద్ధుల శాఖ కార్యాలయాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా సంఘాల మాదిరిగా రాష్ట్రంలో దివ్యాంగులకు మండలానికో కమ్యూనిటీ హాలు నిర్మాణానికి ప్రతి పాదనలు సిద్ధం చేస్తున్నామన్నారు. ముందుగా నియోజక వర్గ స్థాయిలో ఈ నిర్మాణాలు పూర్తి చేసి అనంతరం మండల స్థాయిలో నిర్మాణాలు ప్రారంభిస్తామన్నారు. అలాగే త్వరలో నియోజక వర్గానికి 10 మూడు చక్రాల మోటార్ వాహనాలను అందించనున్నామన్నారు. నిజమైన అర్హత కలిగిన వారికి మాత్రమే ఇవి అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అనంతరం ఇడేపల్లిలోని వృద్ధాశ్రమాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమం ఆశాఖ శాఖ సహాయ సంచాలకులు వి.కామరాజు ,కళింగ అభివద్ధి, డెవలప్‌మెంట్ కార్పోరేషన్ డైరెక్టర్ ఎం.నాగరాజు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న నారాయణ స్వామి

మాట్లాడుతున్న షేక్ ఖాసిం

9న పోరంకిలో బిల్డింగ్ వర్కర్ల మహాసభ

ప్రజాశక్తి-కంకిపాడు : కృష్ణాజిల్లా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ పెనమనూరు మండల కమిటీ మహాసభ తొమ్మిదో తారీఖు ఆదివారం ఉదయం 10 గంటల నుండి పోరంకి విజ్ఞాన భారతి హైస్కూల్లో నిర్వహిస్తున్నట్లు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు షేక్ ఖాసిం తెలిపారు. గురువారం యనమలకుదురు కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ బిల్డింగ్ రంగంలో ఉన్న కార్మికులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని, పనులు లేక అనేక కష్టాలను ఎదుర్కొంటున్నారన్నారు. ప్రభుత్వం కార్మికుల సంక్షేమం కోసం సంక్షేమ బోర్డు నిధులు కార్మికులందరికీ చెందేలా చర్యలు తీసుకోవాలని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెనమనూరు మండల అధ్యక్షులు కే ఆదినారాయణ, జిల్లా కమిటీ సభ్యులు శాంతిరాజు, యనమలకుదురు బిల్డింగ్ వర్కర్ సీనియర్ అధ్యక్షుడు అప్పలరాజు పాల్గొన్నారు.

క్రీడా దుస్తులు పంపిణీ

ప్రజాశక్తి-ఉంగుటూరు : మండల కేంద్ర లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయిని కోసూరు పద్మజ, శ్రీనివాస్ దంపతుల కుమారులు అభిరామ్, అనిరుద్ లు పాఠశాలలోని విద్యార్థుల కోసం పది వేలరూపాయల విలువైన స్పోర్ట్స్ యూనిఫారమ్లను బహుకరించారు. ఈ క్రీడా దుస్తులు పాఠశాల విద్యార్థులకు వ్యాయామం, ఆటలపట్ల ఆసక్తిని పెంచడంతోపాటు, ఆరోగ్యవంతమైన జీవనశైలిని ప్రోత్సహించడంలో తోడ్పడతాయని పాఠశాల ప్రధానోపాధ్యాయిని సి.హెచ్. అనిత అన్నారు.

గుడ్లవల్లేరు మత్స్య సహకార సంఘ ఎన్నిక ఏకగ్రీవం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : గుడ్లవల్లేరు జిల్లా పరిషత్ హైస్కూలులో నిర్వహించిన మత్స్యకారుల సహకార సంఘం లిమిటెడ్ నెం.ఎన్ఎన్1 ఎన్నికల్లో 9 మంది డైరెక్టర్లు, కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి డి.స్వామి శేఖర రావు ఒక ప్రకటనలో తెలిపారు. అధ్యక్షులుగా కుంచాల ఏడుకొండలు, ఉపాధ్యక్షులుగా కుంచాల ఆంజనేయులు, కార్యదర్శిగా కుంచాల దుర్గారా వు, డైరెక్టర్లుగా కుంచాల కొండయ్య, కుంచాల నరసింహారావు, కుంచాల వెంక ట్రావు, కుంచాల శ్రీనివాసరావు, వల్లెపు ఏడుకొండలు, వేముల చిరంజీవి 5 సంవత్సరాల కాలానికి కార్యవర్గంగా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలి పారు. గుడ్లవల్లేరు ఎంపిడిఓ ఎండి ఇమ్రాన్, పంచాయతీ కార్యదర్శి ఎజెఎల్ నరసింహా రావులు ఎన్నికను పరిశీలించగా గుడ్లవల్లేరు పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

మత్స్య సహకార ఎన్నికలు బహిష్కరించిన ఎస్‌సిలు

మండల కేంద్రమైన గుడ్లవల్లేరు మత్స్యకారుల సహకార ఎన్నికలు వివాదాస్పదంగా మారాయి. ఎస్‌సి, బిసిల సొసైటీలో రెండు గ్రూపులై 2014 నుండి న్యాయ పోరాటాలు, బలాబలాలు ప్రదర్శిస్తున్నారు. గురువారం నిర్వహించిన ఎన్నికల్లో మత్స్య శాఖ అధికారులు ఎన్నికలు నిర్వహించడంపై నిరసన వ్యక్తం చేస్తూ ఎస్‌సిలు మత్స్య కారులు ఎన్నికలను బహిష్కరించారు. అనంతరం గుడ్లవల్లేరు ప్రధాన సెంటరులోని అంబేద్కర్ విగ్రహానికి ఎస్సీ మత్స్య కారులు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ మాజీ అధ్యక్షులు ముత్యాల సత్యనారాయణ, సభ్యులు కోండ్రు కోటేశ్వరరావు, వీరాబత్తిన గాబ్రియేలు, ఇలపర్తి వీరయ్య పాల్గొన్నారు.

సాగులో మేలైన యాజమాన్య పద్ధతులు పాటించాలి

ప్రజాశక్తి-ఘంటసాల : ఆచార్య ఎన్.జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని కృషి విజ్ఞాన కేంద్రం, ఘంటసాల శాస్త్రవేత్తల బందం స్థానిక ఘంటసాల మండలం తాడేపల్లి గ్రామంలో మినుము పంటల సాగులో మేలైన సమగ్ర యాజమాన్య పద్ధతులపై అవగాహన నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కేవికే సమన్వయ కర్త డా. డి. సుధా రాణి మాట్లాడుతూ పంటల సాగులో అధిక మోతాదులో రసాయనాలు వినియోగిస్తున్నారని, సాగు ఖర్చు అధికంగా మారి నికర ఆదాయం తగ్గుతుందని, రసాయనేతర పద్ధతులు అవలంభించి అవశేష రహిత పంట ఉత్పత్తులు పొందాలని తెలిపారు. మినుము పంటలో విత్తనాల ఎంపిక, విత్తన శుద్ధి, కలుపు యాజమాన్యం, వైరస్ తెగుళ్ల సమగ్ర యాజమాన్యం, కాండం గజ్జి యాజమాన్యం మొదలగు అంశాల పైన రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కేవికే శాస్త్రవేత్తలు రేవతి, వెంకటలక్ష్మి, పరుచూరి సుభాష్ చంద్రబోస్, బాపట్ల వ్యవసాయ కళాశాల విదార్థినులు పాల్గొన్నారు.

షెడ్డు ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని ధర్నా

ప్రజాశక్తి - గుడివాడ : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కొంతమంది స్థానిక నాయకులు అధికారాన్ని అడ్డం పెట్టుకొని నిరుపేదలపై దౌర్జన్యం చేస్తున్నారని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్ సి పి రెడ్డి ఆరోపించారు. గురువారం స్థానిక ఆర్డీవో కార్యాలయం వద్ద జరిగిన ధర్నాలో ఆయన మాట్లాడుతూ చింతల కాలువ గట్టున జ్యోతిరావు పూలే విగ్రహం సమీపంలో 60 సంవత్సరాల నుంచి శవపేటికలు తయారు చేయడం ద్వారా జీవనం కొనసాగిస్తున్న నిరుపేద ముస్లిం కుటుంబం వేసుకున్న షెడ్డును సామాగ్రిని అర్ధరాత్రి పూట ధ్వంసం చేశారన్నారు. దుకాణంలో విలువైన కలప, పనిముట్లు చోరీ చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని గుడివాడ ఆర్డిఓ బాలసుబ్రమణ్యంకు కుటుంబ సభ్యులతో కలిసి వహీద్ గురువారం వినతిపత్రం అందజేశారు. వహీద్ కుటుంబానికి సంఘీభావంగా మైనార్టీ పెద్దలు సయ్యద్ ము న్వర్, షేక్ సర్కార్, బీసీ సంఘాల నాయకులు మసిముకు ఝూ న్సీ, ఫణి కుమార్, సిపియం నాయకులు లంకా సురేంద్ర పాల్గొన్నారు.

అవకతవకలపై విచారణ

ప్రజాశక్తి-వత్సవాయి: పెనుగంచిప్రోలు గ్రామపంచాయతీ కార్యాలయంలో విజయవాడ ఎల్ఎన్‌వి రాఘవులు విచారణ నిర్వహించారు. అవకతవకలు జరిగినట్లు గ్రామ టిడిపి నాయకులు గ్రామ పంచాయతీ 14వ వార్డు సభ్యులు లగడపాటి ప్రవీణ్‌కుమార్ కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. దీనిపై డిఎల్పిఓ రాఘవులు గ్రామపంచాయతీ కార్యాలయంలో విచారణ నిర్వహించారు. రాఘవులు మాట్లాడుతూ ప్రాథమికంగా విచారణ చేపట్టామని మరోసారి పూర్తిస్థాయిలో విచారణ నిర్వహించి జిల్లా స్థాయి అధికారులకు నివేదిక సమర్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచి వేల్పుల పద్మకుమారి, పంచాయతీ కార్యదర్శి గొర్రెపాటి శ్యామ్‌కుమార్, ఎంపీడీవో కె.వి సుబ్బారావు పాల్గొన్నారు.

ఎంవి కృష్ణారావుకు ఘన నివాళి

ప్రజాశక్తి-అవనిగడ్డ : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి మండల వెంకటకృష్ణారావు శతజయంతి ఉత్సవాలను పురస్కరించుకొని మాజీ శాసనసభ్యులు, సామినేని ఉదయభాను గురువారం రాజీవ్ సెంటర్లోని కృష్ణారావు విగ్రహానికి పూలదండలు వేసి నివాళులర్పించారు. టిడిపి మండల పార్టీ అధ్యక్షులు యాసం చిట్టిబాబు, జనసేన సీనియర్ పార్టీ నాయకులు తెలంగాణ ,ఆంధ్రప్రదేశ్ రాధా రంగా మిత్రమండలి నాయకులు ధర్మారావు, బచ్చు వెంకట్ నాథ్ పాల్గొన్నారు. అదేవిధంగా టిడిపి చల్లపల్లి మండల పార్టీ అధ్యక్షులు, ఆ మండల వైస్ ఎంపీపీ మోర్ల రాంబాబు ఆధ్వర్యంలో కూటమి నాయకులు ఎం వి కష్ణారావు విగ్రహానికి పూలదండలు వేసి నివాళులర్పించారు. ఘంటసాల ఏఎంసీ చైర్మన్ తోట కనకదుర్గ, ఏపీ స్టేట్ ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్, చల్లపల్లి సర్పంచ్ పైడిపాముల కష్ణకుమారి, ఎంపీపీ కోట విజయ రాధిక, తెలుగు యువత జిల్లా అధ్యక్షులు మోర్ల శివ తదితరులు పాల్గొన్నారు.

అధ్వానంగా రాముడుపాలెం రోడ్డు

ప్రజాశక్తి-చల్లపల్లి : గ్రామీణ ప్రాంతాల లోని రోడ్లు అధ్వానంగా మారి ఇబ్బందులు ఎదుర్కొంటున్నా పాలకులకు మాత్రం పట్టడంలేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలుపరచటంలో ప్రభుత్వం విఫలమయ్యిందని ఆరోపిస్తున్నారు.. మండల పరిధిలోని నడకుదురు నుండి రాముడుపాలెం వెళ్లే రహదారి ప్రజలకు నరకం చూపిస్తుందని శివారు గ్రామాలైన రాముడుపాలెం, నాదెళ్లవారి పాలెం గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. జన్మభూమి కార్యక్రమంలో భాగంగా మాజీ ఎమ్మెల్యే పాటూరు రామయ్య నిధులతో నడకుదురు నుండి రాముడు పాలెం వరకు మూడు కిలోమీటర్ల దూరం వేసిన రహదారి నేడు శిథిలావస్థలోకి చేరిన పట్టించుకునే నాథుడు కరువయ్యారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాముడుపాలెం, నాదెళ్లవారి పాలెం గ్రామాల నుండి నిత్యం విద్యార్థులు నడకుదురు, పురిటిగడ్డ, చల్లపల్లి పాఠశాలకు, కళాశాలలకు వెళ్లేందుకు ఇదే ప్రధాన రహదారి. ఈ రహదారి గోతుల పడి, రోడ్డు కి ఇరువైపుల ఉన్న అంచులు కోతకు గురై రోడ్డు కుంచించుకు పోవడంతో ఇద్దరు ఎదురుగా వస్తున్న వాహనాలు తప్పుకునేందుకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అలాగే రోడ్డు మధ్య భాగంలో ఎత్తు పల్లాలు ఏర్పడి ద్విచక్ర వాహనాలు సైతం వెళ్లేందుకు మార్గం లేక ప్రమాదాలు జరుగుతున్నాయి. రాత్రి సమయంలో ఈ రోడ్డు ప్రయాణం ప్రమాదంగా ఉందని విద్యార్థిని విద్యార్థులు ఆరోపిస్తున్నారు. రోడ్డు మధ్యలో ఎత్తు పల్లాలతో పాటు పెద్ద గుంటలు ఏర్పడటంతో ప్రయాణం సాగటం లేదని, ద్విచక్ర వాహనాలు సైతం మరమ్మతులు గురవుతున్నాయని వాహనదారులు విచారణ వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా ఈ రహదారి వెంట సుమారుగా 600 ఎకరాల్లో వరి, అపరాల పంటలు సాగుతున్నాయి. వ్యవసాయ రంగానికి అవసరమైన ఎరువులు తీసుకు వెళ్ళేందుకు రైతాంగం ఇబ్బంది పడుతున్నారు.

జోగి కుల ప్రస్తావన తేవడం సిగ్గుచేటు : కొల్లూరి

ప్రజాశక్తి-అవనిగడ్డ : కల్తీ మద్యం కేసులో అరెస్ట్ అయిన మాజీ మంత్రి జోగి రమేష్ కులం కార్డు వాడుకోవడం సిగ్గుచేటు అని అవనిగడ్డ ఏఎంసి చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వం రావు అన్నారు. గురువారం నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ నాసిరకం మద్యంతో అనేక మంది ప్రాణాలు పోయాయన్నారు. ఆధారాలతో దొరికిన జోగి రమేష్ కులాన్ని వాడుకునే ప్రయత్నం హేయమైన చర్య అన్నారు. నాసిరకం మద్యంతో జరిగిన దుష్పరిణామాలకు బాధ్యులు ఎవరైనా చట్ట ప్రకారం శిక్షకు గురి కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ అద్దంకి నారాయణరావు, సీనియర్ నాయకులు బండి రాఘవ, పిఐసిఎస్ అధ్యక్షులు బళ్ల ప్రసాద్, మాజీ సర్పంచ్ చెన్ను గాంధీ, డైరెక్టర్ పుప్పాల ఏసు, బళ్ల శ్రీనివాస రావులు పాల్గొన్నారు.

విద్యుత్ సవరణ బిల్లు ముసాయిదాను ఆమోదించొద్దు

విద్యుత్ వినియోగదారుల ఐక్యవేదిక కన్వీనర్ ఆంజనేయులు

ప్రజాశక్తి-విజయవాడ: కేంద్ర ప్రభుత్వం పంపిన విద్యుత్ (సవరణ) బిల్లు ముసాయిదాను ఆమోదించవద్దని విద్యుత్ వినియోగదారుల ఐక్యవేదిక రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది. స్థానిక బాలోత్సవ్ భవన్‌లో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో కన్వీనర్ ఎంవి ఆంజనేయులు మాట్లాడుతూ విద్యుత్ బిల్లు మూలంగా ప్రజలకు, ప్రభుత్వానికి జరగబోయే నష్టాలను రాష్ట్ర ప్రభుత్వం లేవనెత్తాలని కోరారు. ఈ బిల్లును తిరస్కరిస్తున్నట్లుగా కేంద్ర ప్రభుత్వానికి స్పష్టంగా తెలియజేయాలని కోరారు. ఈ బిల్లు దేశంలోని విద్యుత్ పంపిణీ వ్యవస్థను ధ్వంసం చేసేదిగా ఉందన్నారు. విద్యుత్ సరఫరా అత్యంత ఖరీదైనదిగా మారుతుందన్నారు. సవరణ బిల్లును ఆమోదించవద్దని కోరుతూ ముఖ్యమంత్రికి, విద్యుత్ శాఖ మంత్రికి, చీఫ్ సెక్రటరీకి మెయిల్ ద్వారా వినతులు పంపినట్లు చెప్పారు. లక్షల కోట్ల రూపాయల ప్రజాధనంతో నిర్మించిన వాటిని ప్రైవేటు కంపెనీలకు కట్టబెట్టడానికి ఈ సవరణలు ప్రతిపాదించారన్నారు. విద్యుత్ ఒప్పందాలకు బదులుగా విద్యుత్ మార్కెట్‌ను ప్రోత్సహించే అధికారం రెగ్యులేటరీ కమిషన్లకు ఇవ్వబోతున్నారని పేర్కొన్నారు. ఇవన్నీ విద్యుత్ పంపిణీ వ్యవస్థను ప్రభుత్వ రంగం నుండి తప్పించి ప్రైవేటు రంగానికి అప్పగించటానికి ఉద్దేశించినవని తెలిపారు. క్రాస్ సబ్సిడీలను రద్దు చేయటానికి మరో సవరణ ప్రతిపాదించారని, ఇది జరిగితే సాధారణ ప్రజానీకానికి విద్యుత్ ఛార్జీలు భారీగా పెరుగుతాయన్నారు. క్రాస్ సబ్సిడీలు రద్దయితే వ్యవసాయంతో పాటు చిన్న పరిశ్రమలు తీవ్రంగా దెబ్బతింటాయని చెప్పారు. నిరుద్యోగ సమస్య తీవ్రం అవుతుందన్నారు. ఈ సమావేశంలో ఐక్యవేదిక నాయకులు చంద్రశేఖర్, ఎ.పున్నారావు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఆంజనేయులు

కరాటే విజేతలకు అభినందన

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పట్టణానికి చెందిన వారియర్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ విద్యార్థులు ఈ నెల 1, 2 తేదీల్లో మైసూరులో జరిగిన ఆల్ ఇండియా షిటో ర్యూ కరాటే ఛాంపియన్‌షిప్‌లో పాల్గొని విజేతలుగా నిలిచారు. ఎం.కార్తికేయ కూమిటే విభాగంలో గోల్డ్ మెడల్, కటా విభాగంలో సిల్వర్ మెడల్ పి.అభిషిత్ కుమిటే విభాగంలో సిల్వర్ మెడల్ సాధించారు. విజేతలకు ఎమ్మెల్యే రాజగోపాల్ తన నివాసంలో గురువారం అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఇర్రి నరసింహారావు, సామినేని మనోహర్, మాజీ కౌన్సిలర్ గుంజా ఏడుకొండలు, కారుపాటి ఏసుబాబు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జ్వాలా తోరణం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: ముక్త్యాల గ్రామంలోని శ్రీ భవానీ ముక్తేశ్వర స్వామి దేవస్థానంలో బుధవారం రాత్రి కార్తీక పౌర్ణమినిపురస్కరించుకొని దేవస్థాన వంశపారంపర్య ధర్మకర్త డాక్టర్ వెలగపూడి లక్ష్మణ ఇందిరాదత్తు పర్యవేక్షణలో కార్యనిర్వహణాధికారి కానూరి సురేష్ బాబు అధ్వర్యంలో జ్వాల తోరణం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహాశీల్దార్ మనోహర్, సిఐ పి.వెంకటేశ్వర్లు, యస్ఐ సూర్య శ్రీనివాస్, కెసిపి ప్రతినిధి పాటిబండ్ల రామ్ ప్రసాద్ పాల్గొన్నారు.

సిఎం సహాయ నిధి పంపిణీ

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: జగ్గయ్యపేట నియోజకవర్గానికి చెందిన 29 మంది బాధితులకు మొత్తం రూ.14,67,529 విలువైన సిఎం సహాయనిధి చెక్కులను గురువారం ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తన నివాసంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో కొఠారు సత్యనారాయణ ప్రసాద్, ఇర్రి నరసింహారావు, నకిరకంటి వెంకట్, మల్లెల కొండయ్య, కర్ల జోజి, గుంజ ఏడుకొండలు, బెల్లం కోటేశ్వరరావు, కంభంపాటి పుల్లారావు తదితరులు పాల్గొన్నారు. **నందిగామ:** ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి 59 మంది లబ్ధిదారులకు రూ.31,83,832 విలువైన ఆర్థిక సహాయం చెక్కుల రూపంలో నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అందజేశారు. ఈ కార్యక్రమంలో కంచికచర్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ కోగంటి వెంకట సత్యనారాయణబాబు, మున్సిపల్ చైర్‌పర్సన్ మండవ కృష్ణకుమారి పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: ఎన్‌టిటిపిఎస్ ఆధ్వర్యంలో కొండపల్లిలో గురువారం మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. అనుమోలు కన్వెన్షన్‌లో నిర్వహించిన శిబిరాన్ని ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ ప్రారంభించారు. ఉచిత వైద్య శిబిరంలో ఊపిరితిత్తుల పరీక్షలు, ఎలక్ట్రోకార్డియోగ్రాఫ్ పరీక్షలు, ఇకో, మధుమేహం, ఎముకలకు, కంటికి, దంతాలకు సంబంధించిన పరీక్షలు 293 మందికి నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చిట్టిబాబు, టిడిపి నాయకులు జంపాల సీత రామయ్య, జనసేన నాయకులు అక్కల గాంధీ, పర్యవేక్షక ఇంజనీర్ పరిపాలన విభాగం కె.వి.నాగేశ్వరరావు, డిప్యూటీ సెక్రటరీ పి.శ్రీదేవి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సివిల్ వాసుదేవరావు పాల్గొన్నారు.

విద్యార్థుల శారీరక, మానసిక ఎదుగుదలకు కృషి

శ్రీ గౌతమ్ విద్యాసంస్థల అధినేత సూర్యారావు

ప్రజాశక్తి-విజయవాడ సిటీ: శ్రీ గౌతమ్ విద్యాసంస్థల విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో ప్రతిభ పాటవాలు కనబరిచి ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నారని విద్యాసంస్థల అధినేత నల్లాన సూర్యారావు వెల్లడించారు. ఇటీవల నిర్వహించిన వివిధ పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు అభినందన సభ గురువారం నిర్వహించారు. పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలు అందజేశారు. సూర్యారావు మాట్లాడుతూ విద్యార్థులకు అత్యుత్తమ నాణ్యత ప్రమాణాలతో కూడిన విద్యా బోధన అందించడంతో పాటు మానసిక, శారీరక ఎదుగుదల పెంపొందించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో శారీరక దఢత్వానికి కరాటే, మేధో సంపత్తి పెంపొందించేందుకు చదరంగం, లలిత కళల పట్ల విద్యార్థుల్లో ఆసక్తి కనబరిచేందుకు నత్యం వంటి వాటితో పాటు విద్యార్థుల్లో ఆధ్యాత్మికత,భక్తి భావాన్ని పెంపొందించే క్రమంలో భగవద్గీత కంఠస్థం వంటి కార్యక్రమాలు నిర్వహిస్తూ తగు శిక్షణ ఇప్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ గౌతమ్ విద్యాసంస్థల ప్రిన్సిపల్ తులసి, చెస్ మాస్టర్ రామకృష్ణ, కరాటే శిక్షకులు దాస్, ఆరీఫ్, సతీష్ భగవద్గీత ఉచ్చారణ తరగతుల సమన్వయకర్తలు లావణ్య, సునీత, శ్రీరామ్, ఉమా, శ్రీదేవి, మధులత, రేష్మ, కుందన పాల్గొన్నారు.

టిడ్కో లబ్ధిదారులకు ఇళ్లు అప్పగించాలి : సత్యబాబు

ప్రజాశక్తి-విజయవాడ సిటీ: ప్రభుత్వాలు నిరుపేదలకు పక్కా గృహాలు కేటాయించకుండా దగా చేస్తున్నాయని సిపిఎం ఫ్లోర్ లీడర్ బోయి సత్యబాబు ధ్వజమెత్తారు. 50వ డివిజన్ గొల్లపాలెం గట్టు ప్రాంతంలో అర్హులైన నిరుపేదలకు టిడ్కో ఇల్లు కేటాయిస్తున్నామని డీడీలు కట్టించుకుని ఎనిమిది సంవత్సరాలు గడుస్తున్నా నేటికీ ఇళ్లు కేటాయించలేదంటూ మండిపడ్డారు. ఇళ్లు పొందని లబ్ధిదారులకు బ్యాంకుల నుంచి తీసుకున్న రుణాలకు వడ్డీలు చెల్లించమని నోటీసులు ఇస్తున్నారన్నారు. మూడు ప్రభుత్వాలు వచ్చినా డీడీలు కట్టిన లబ్ధిదారులకు ఇళ్లు అప్పగించడం లేదన్నారు. టిడ్కో ఇళ్ల సాధనకు ఉద్యమాల్ని ఉధృతం చేస్తామని, బ్యాంకు రుణాలు ప్రభుత్వం బాధ్యత తీసుకుని నోటీసులు నిలుపుదల చేయాలని సత్యబాబు డిమాండ్ చేశారు.

నేడు ప్రజాదర్బార్

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: మండలంలోని చిల్లకల్లు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం జగ్గయ్యపేట మండల స్థాయి ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు మండల అభివృద్ధి అధికారి జి.నితిన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో శాసన సభ్యులు శ్రీరాం రాజగోపాల్, మండల స్థాయి అధికారులు పాల్గొని ప్రజల నుండి అర్జీలను స్వీకరిస్తారని తెలిపారు.

సాయిల్ టెస్టింగ్‌పై వర్క్‌షాప్

ప్రజాశక్తి-మైలవరం: స్థానిక డాక్టర్ లకిరెడ్డి హనీమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో ఏరి స్ ఆగ్రో లిమిటెడ్ భాగస్వామ్యంతో సాయిల్ టెస్టింగ్ అనే అంశంపై రెండు రోజులు పాటు జరిగే వర్క్‌షాప్ గురువారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఇ ల్లా రవి మాట్లాడుతూ మానవుని యొక్క ఆరోగ్యము, ఆరోగ్యం కొరకు రక్త పరీక్షలు ఏ విధంగా అవసరమో వ్యవసాయ భూమిలో సారవంతం తెలుసుకొనుటకు సాయిల్ టెస్ట్ అవసరమన్నారు. ఈ వర్క్ షాప్ ద్వారా భూసార పరీక్ష లాభాలు,, విధానము గురించి విద్యార్థిని విద్యార్థులు స్వయంగా నేర్చుకునే అవకాశం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏరి స్, ఆగ్రో లిమిటెడ్ జోనల్ మేనేజర్ అశోక్, రసాయన శాస్త్ర హెచ్ఒడి ఫణికుమార్ పాల్గొన్నారు.

రైతులు పేర్లు నమోదు చేసుకోవాలి

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: జగ్గయ్యపేట నియోజకవర్గంలో పత్తి పండించే రైతులు, కౌలు రైతులు పత్తి అమ్మకం కోసం పేర్లను నమోదు చేసుకోవాలని మార్కెట్ యార్డు కార్యదర్శి వి భాస్కరరావు అన్నారు. పత్తి పండించే రైతులు, కౌలు రైతులు పత్తి అమ్మడం కోసం కపాస్ కిసాన్ యాప్‌లో స్లాట్ బుకింగ్ చేసుకోవాలన్నారు. స్లాట్ బుకింగ్ కోసం రైతు ఆధార్ కార్డు, పాస్ బుక్‌ను వెంట తీసుకెళ్లాలని, కౌలు రైతు అయితే తప్పనిసరిగా ఆధార్ కార్డుతో పాటు కౌలు కార్డును తీసుకెళ్లాలని పేర్కొన్నారు. పత్తి పంటలో 8 శాతం తేమ ఉంటే ఒక్క క్వింటాకి 8110 రూపాయలు, అంత కంటే ఎక్కువగా ఉంటే ప్రతి ఒక్క శాతానికి 81 రూపాయల నగదు తగ్గించడం జరుగుతుందని, తేమ శాతం 12 కంటే ఎక్కువ ఉంటే బయర్ కొనుగోలుపై షరతలుంటాయని తెలిపారు.

విద్యా రంగంలో కెబిఎన్ సేవలు అపూర్వం

ప్రజాశక్తి-విజయవాడ సిటీ: మారుతున్న సమాజ అవసరాలకు అనుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్దేందుకు కొత్త కోర్సులను ప్రవేశపెడుతూ విద్యారంగంలో నూతన ఒరవడికి కేబీఎన్ కళాశాల శ్రీకారం చుడుతోందని కృష్ణ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.రామ్‌జీ అన్నారు. కేబీఎన్ కళాశాల 61వ వ్యవస్థాపక దినోత్సవం గురువారం నిర్వహించారు. రాంజీ మాట్లాడుతూ విద్యా బోధనకు పరిమితం కాకుండా విద్యార్థులను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడానికి, వారిలో జీవన నైపుణ్యాలు పెంచడానికి కేబీఎన్ కళాశాల కృషి చేస్తుందన్నారు. మూడు లక్షల మందికి పైగా విద్యార్థులు ఈ సంస్థ ద్వారా ఉన్నత విద్యావంతులై ప్రపంచవ్యాప్తంగా వివిధ రంగాలలో ఉత్తమ స్థాయిలో ఉన్నారన్నారు. వ్యాపార కోణానికి దూరంగా ఉంటూ సమాజ సేవకు విద్యారంగాన్ని కేబీఎన్ కాలేజీ ఆలంబనగా చేసుకుందన్నారు. సెక్రటరీ డాక్టర్ టి.శ్రీనివాసు మాట్లాడుతూ అంకిత భావం కలిగిన అధ్యాపకుల సహకారంతో తమ కాలేజీ విజయాలు సాధిస్తుందన్నారు. త్వరలో బీఫార్మసీ కళాశాలను ప్రారంభిస్తున్నామని చెప్పారు. ప్రిన్సిపల్ డాక్టర్ జి.కృష్ణవేణి మాట్లాడుతూ ఏడాది కాలంలో 120కి పైగా స్కోపస్ పరిశోధనా పత్రాలను తమ అధ్యాపకులు ప్రచురించారన్నారు. వచ్చే ఏడాది నుంచి ఇంటిగ్రేటెడ్ టీచర్ ఎడ్యుకేషన్ ప్రోగ్రాం ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. కేబీఎన్ కాలేజీ ప్రచురించిన కేబీఎన్ జర్నల్ ఆఫ్ కంప్యూటర్ సైన్సెస్ అండ్ అప్లికేషన్స్ జర్నల్‌ను రాంజీ ఆవిష్కరించారు. పీహెచ్డీ పొందిన అధ్యాపకులతో పాటు సుదీర్ఘకాలం కళాశాలలో సేవలందించిన టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్‌ను సత్కరించారు. తొలుత కళాశాల విద్యార్థులు పలు సాంస్కృతిక అంశాలు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రెసిడెంట్ ఉసిరిక ఉమామహేశ్వరరావు, హై స్కూల్స్ కమిటీ ప్రెసిడెంట్ టి శేషయ్య, ట్రెజరర్ బాబా విజయ్ కుమార్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ వి.నారాయణరావు పాల్గొన్నారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రామకృష్ణ కార్యక్రమాన్ని నిర్వహించారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం
పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...
మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218
విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.